ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
బుధవారం 20-05-2026 పేజీలు : 16

## మంజీరా నది నుంచి యథేచ్ఛగా
# అక్రమ ఇసుక రవాణా

- అధికారుల నిర్లక్ష్యంపై రైతులు, గ్రామస్తుల ఆగ్రహం
- రాత్రి వేళల్లో టిప్పర్లు, జేసీబీలతో జోరుగా సాగుతున్న ఇసుక దందా

14 పేజీలో...

# మేడికుంట చెరువుకు విముక్తి

▶ గుర్రపుడెక్క తొలగింపుపై ప్రశంసల జల్లు!
▶ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని స్థానికుల డిమాండ్
▶ సీఎంఓ, హైడ్రా, మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు



6 పేజీలో...

## ధాన్యం కొనుగోళ్లపై బిఆర్ఎస్ నాయకుల
# ఆరోపణలు అవాస్తవం




మంత్రి పొన్నంపై ఆరోపణలు చేస్తే తీవ్రంగా స్పందిస్తాం కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక

10 పేజీలో...

## నేడు శాశ్వత హుండీ లెక్కింపు
### – ఈఓ సాకే రమేష్ బాబు

ఉరవకొండ మే 19 (విజన్ ఆంధ్ర ): మండల పరిధిలో ఉన్న పెన్నోహోబిలంలో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవం లో స్వామి వారికీ భక్తుల ద్వారా రాబడిన శాశ్వత హుండీల కానుకలను బుధవారం ఉదయం ఆలయ ప్రాంగణలో దేవాదాయ శాఖ అధికారులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లెక్కించడం జరుగుతుందని ఈఓ సాకే రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## కనుమరుగవుతున్న బంధాలు: కలిసి ఉంటేనే కలదు సుఖం




15 పేజీలో...

## జహీరాబాద్‌లో 'పీఎం విశ్వకర్మ' కింద
# కుట్టు మిషన్ల పంపిణీ

– 36వ వార్డు కౌన్సిలర్ అప్పం శ్రావణ్ కుమార్



10 పేజీలో...

# పేద రెడ్డి విద్యార్థులకు ఉచిత శిక్షణ

## -బుట్టెం మాధవరెడ్డి



భువనగిరి మే 19(విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని ప్రతి ఒక్క విద్యార్థికి ఉంటుంది అని అయితే ప్రభుత్వ ఉద్యోగం పొందాలంటే కొంత సమయంతో కూడుకున్నపని అని,ఈ సమయంలో ఆర్థిక భారం అనేది ప్రధానమైన అడ్డంకిగా ఉంటుందని,ఈ క్రమంలో ప్రభుత్వం తరపున ఇతర కులాల వారికి వివిధ రూపాలలో ఆర్థిక సహాయం అందుతున్నదనీ కానీ అగ్రకులం అనే ఒక్క కారణంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి చేయూతనివ్వాలనే ఎలాంటి పథకం ద్వారా ఆర్థిక సాయం అందకపోవడం వలన వారు ఆర్థికంగా భారం మోయలేక ఎంతో ప్రతిభ ఉండి కూడా ప్రభుత్వ ఉద్యోగం పొందాలనే కల కలగానే మిగిలిపోతుందని, ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు నిరుత్సాహపడుతున్న తరుణంలో ప్రతిభ ఉన్న విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించాలని దృఢ నిశ్చయంతో "రెడ్డి జాగృతి చారిటబుల్ ట్రస్ట్" ని ఏర్పాటు చేయడం జరిగిందనీ బుట్టెం మాధవరెడ్డి తెలిపారు. ఈ ట్రస్ట్ ద్వారా రానున్న రోజుల్లో ఎస్సై ,కానిస్టేబుల్ నోటిఫికేషన్ పడుతున్న తరుణంలో వారికి ఉచిత శిక్షణ ,వసతిగృహం ,గ్రౌండ్ ప్రాక్టీస్ ఇవ్వాలని అందులో భాగంగా మొదటి బ్యాచ్ గా 35 మంది రెండో బ్యాచ్ గా 36 మంది కి రెడ్డి జాగృతి ట్రస్టు ద్వారా ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలకి చేరుకున్న ఉచిత నోట్ పుస్తకాలు



కల్లూరు, మే 19 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న ఉచిత నోట్ పుస్తకాలను మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ముందస్తుగానే పంపిణి కార్యక్రమం చెప్పట్టిన మండల విద్యా శాఖ అధికారి పి.నివేధిత. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించే నోట్ పుస్తకాలను విద్యా శాఖ నుంచి మంగళవారం పట్టణం లోని ప్రభుత్వ హై స్కూల్ వచ్చిన నోట్ పుస్తకాలను మండల విద్యాశాఖ అధికారిని మండలం లోని ఉన్న ప్రభుత్వం పాఠశాలల ప్రధానోపాధ్యాయు లకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి కొత్తపల్లి సర్పంచ్

లింగాల గణపురం మే 19(విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గాదెపాక విష్ణు ఉపాధి హామీ పనులను పరిశీలించడం జరిగింది. అదేవిధంగా వారితో కలిసి కాసేపు పనిచేయడం జరిగింది. గ్రామంలోని అందరూ కూడా ఉపాధి హామీ పనులను ఉపయోగించుకోవాలని చెప్పడం జరిగింది. మనం గ్రామంలో చేస్తున్న ఉపాధి హామీ పని ఆధారంగానే గ్రామ పంచాయతీకి గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించ బడతాయని, ఎంత ఎక్కువగా పనిచేస్తే అన్ని ఎక్కువ డబ్బులు జమ అవుతాయి అని చెప్పడం జరిగింది.అదేవిధంగా ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం తొందరగా వచ్చి తొందరగా పని ముగించుకొని వెళ్లాలని, వడ దెబ్బ తగులకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ చారి, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.లి





# సామాన్యుల బ్రతుకు భారంగా మార్చిన కేంద్ర ప్రభుత్వం

## - సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు




బోనకల్,మే19 (విజన్ ఆంధ్ర) : పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకు భారాన్ని మరింత భారం గా మార్చిన కేంద్ర ప్రభుత్వ తీరును సిపిఐమండల కార్యదర్శి యంగల ఆనందరావు ఖండించారు. మండల పరిధిలోనీ కలకోటలో వైరా – మధిర ప్రధాన రహదారి పై సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం మంగళవారం చేపట్టారు. ఈసందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ...బంగారం కొనుగోలు ఆపాలని, ఖర్చులు తగ్గించాలని, వాహనాలను అతిగా వాడొద్దని చెప్పిన ప్రధానమంత్రి పెట్రోల్, డీజిల్ ధరలను మాత్రం పెంచడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే పెరిగిన నిత్యావసరాల ధరలతో సతమతమవుతుంటే ఈ పెంపు ఏందని ఆయన మండిపడ్డారు. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన వెంటనే వాణిజ్య సిలిండర్ ధరను ఏకంగా రూ.వెయ్యి వరకు పెంచి సామాన్యులకు మే డే కానుకిచ్చిన మోదీ ప్రభుత్వం, కొత్త సీఎంలు పాలనాపగ్గాలు చేపట్టక ముందే పెట్రో భారాన్ని మోపడం పై ఆయన అవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నిర్ణయాలు సామాన్యుల పాలిట శాపంగా మారాయన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడంతో మూలిగే నక్కపై తాటికాయ పడినట్టు సామాన్యులను ఇంధన ధరలు మరింత కుంగదీయనున్నాయన్నారు. పెట్రోల్ రూ. 3.39 పైసలు పెంచటంతో జిల్లాలో లీటర్ పెట్రోల్ ధర రూ.110లకు చేరగా.. డీజిల్ ధర లీటర్కు రూ.3.27 పైసలు పెరగడంతో దాని ధర 103కు చేరిందన్నారు. మరో రెండు మూడు వారాల్లో మరో రూ 10 లు పెంచనున్నట్లు ఇప్పటికే సమాచారం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు గ్రామ శాఖ కార్యదర్శి వెంగళ పెద్ద రమేష్ మండల నాయకురాలు వెంగళ వెంకటమ్మ తోటపల్లి ఏసు మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ వెంగళ సుందరావు పాలకమండలి సభ్యురాలు వెంగళ కృష్ణవేణి మాతంగి ప్రమీల వెంగళ వసంత వెంగళ విమలమ్మ తదితరులు పాల్గొన్నారు

# రైతులు దళారుల నమ్మి మోసపోవద్దు



స్టేషన్ ఘన్‌పూర్, మే 19, (విజన్ ఆంధ్ర) : రైతులు దళారుల నమ్మి మోసపోవద్దని పండించిన ప్రతీగింజను కొనుగోలు చేస్తామని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం చిల్పూరు మండలంలోని రాజవరం గ్రామ ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రానికి అలాట్ అయిన మిల్లు యాజమాన్యం మాత్రం మిల్లులో ఖాళీ లేదని ధాన్యం తీసుకోవడానికి నిరాకరిస్తున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ఇంకా 50శాతం ధాన్యం ఉందని దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకి ఫోన్ చేసి రాజవరం కొనుగోలు కేంద్రంలోని పరిస్థితిని వివరించారు. రాజవరం కొనుగోలు కేంద్రంతో పాటు చాలా కేంద్రాలలో మిల్లర్లతో సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. వెంటనే మిల్లుల రి-ట్యాగింగ్ చేయాలని సూచించారు. వీలైనంత త్వరగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, సర్పంచులు, మండల ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త మెడికల్ బంద్‌ను జయప్రదం చేయండి



ఏన్కూరు, మే 19(విజన్ ఆంధ్ర): ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నేడు జరిగే మెడికల్ షాపుల బంద్ ను జయప్రదం చేయాలని మెడికల్ అసోసియేషన్ మండల అధ్యక్షులు గుడ్ల వెంకటేశ్వరావు మంగళవారం పిలుపునిచ్చారు. ఆన్ లైన్ మందుల అమ్మకాల వలన లాభాలు కంటే ప్రజలకు నష్టాలు ఎక్కువగా ఉన్నాయని వాటిని తక్షణమే నిలిపివేయాలని, పెద్ద కంపెనీలు అన్యాయ ధరల విధానం నిలిపివేయాలని, ఈ ఫార్మసీల అక్రమ కార్యకలాపాలు నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నకిలీ మందులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రజలకు నాణ్యమైన మందులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అధిక ఎమ్మార్పీలను రద్దు చేయాలని, ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటానికి న్యాయమైన వ్యాపార విధానాలను అమలు చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా 12 లక్షలు 40 వేల మంది కెమిస్ట్ ల జీవనోపాధిని రక్షించడానికి మే 20న దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ శాంతియుతంగా నిరసనలు తెలియజేయడం జరుగుతుందన్నారు. దీనికి మండలంలోని ప్రజలందరూ సహకరించాలని కోరారు. స్థానిక తహశీల్దారు, ఎంపీడీఓ, ఎస్సైలకు బంద్ కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పాలెపు పాపారావు, కోపేల రామారావు, షేక్ హుస్సేన్ ఉద్దీన్, షేక్ పెంటు సాహెబ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ సోదరులకు న్యాయం చేయాలి

## -పూస శ్రీనివాస్



భువనగిరి మే 19(విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ఉద్య మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ కి యాదాద్రి భువనగిరి జిల్లా ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణం లోని అమరవీరుల స్తూపం వద్ద పూల మాల వేసి శాలువాలతో సత్కరించి, ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉ ద్యమం లో ముస్లిం మైనారిటీ లు అందరు ఏక తాటి పైకి వచ్చి ఆమరణ నిరాహార దీక్షలు సైతం చేసారని గుర్తు చేసారు. అలాగే మలిదశ ఉద్యమం లో భాగస్వాములై తెలంగాణ రాష్ట్రం వచ్చే దాక పోరాటం చేసారని అన్నారు. ప్రభుత్వం కూడ తెలంగాణ ఉద్యమం లో పాల్గొన్న ముస్లిం మైనారిటీ లకు కూడ న్యాయం చేయాలనీ అన్నారు.

## ఉద్యోగులు తీవ్ర ఆందోళన

అక్కన్నపేట, మే 19 ( విజన్ ఆంధ్ర ) : రాష్ట్రంలో సుమారు రెండున్నర లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులు ఓల్డ్ పెన్షన్ స్కీం (ఓపీఎస్) అమలు చేయాలని చాలా కాలంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారని టీఆర్టీఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మానేటి ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) విధానంతో ఉద్యోగుల భవిష్యత్ అనిశ్చితిలో పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్మెంట్ తర్వాత ఎంత పెన్షన్ వస్తుందో స్పష్టత లేకపోవడం, కనీస పెన్షన్‌కూ హామీ లేకపోవడం వల్ల ఉద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన 57/4, 57/5 మెమోల ప్రకారం జనవరి 2004 నాటికే ఎంపిక ప్రక్రియ పూర్తై, అనంతరం నియామక ఉ త్తర్వులు పొందిన ఉద్యోగులకు ఓపీఎస్ వర్తింపజేయాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఈ ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఉద్యోగులు ఆశించినప్పటికీ, ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ దాఖలు చేయడం నిరాశ కలిగించిందన్నారు. ఈ నెల 5న జేఏసీతో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించినప్పటికీ, అధికారులు విరుద్ధంగా వ్యవహరించడం ప్రభుత్వ విశ్వసనీయతను దెబ్బతీస్తోందని విమర్శించారు. సుప్రీంకోర్టులో వేసిన ఎస్ఎల్‌పీని వెంటనే ఉపసంహరించుకుని, 2003 డీఎస్సీ టీచర్లతో పాటు అర్హులైన ఉద్యోగులందరికీ ఓపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆందోళనలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఉద్యోగులకు, ప్రభుత్వానికి మధ్య దూరం పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సీఎం వెంటనే చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందజేసిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ

లింగాల గణపురం మే 19 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందజేశారు ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఒక ఓఆర్ఎస్ ప్యాకెట్ 24 గంటల లోపు ప్యాకెట్ను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు, ఏఎన్ఎం సంపూర్ణ, ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, వార్డ్ మెంబర్స్, మరియు ఎణజ చెర్మన్ బత్తిని అశోక్ కుమార్ గౌడ్,సీనియర్ నాయకులు కొయ్యడ రామలింగం, రామచంద్రం, జెగ్గం ఆనంద్,కొత్తకొండ గంగాధర్, గౌరిగే మధు, ఉపాధి హామీ సిబ్బంది నల్ల శ్రీనివాస్, కారాబర్ అజయ్, ఆశ వర్కర్స్,ఉపాధి హామీ కూలీలు మెట్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాచైతన్యానికి వేగుచుక్క కామ్రేడ్ సుందరయ్య ..

### కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య..

### -అబ్బాయిపాలెం లో సుందరయ్య 41వ వర్ధంతి..

మరిపెడ, విజన్ ఆంధ్ర : దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విప్లవ వీరుడు,గొప్ప పార్లమెంటు నేత కామ్రేడ్ సుందరయ్య జీవితం ప్రజా చైతన్యానికి వేగుచుక్క అని సామాజిక ఉద్యమకారులు, జిన్నా లచ్చయ్య అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో ఆదర్శ కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సిఐటియు- సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం సిపిఎం వార్డు సభ్యురాలు నందిపాటి ఉప్పలమ్మ అధ్యక్షతన జరిగింది, సమావేశానికి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుందరయ్య అంటే కేవలం ఉద్యమ నాయకుడు మాత్రమే కాదు గొప్ప ఆలోచనపరుడు విశాలాంధ్రలో ప్రజారాజ్యం, వీర తెలంగాణ విప్లవ పోరాటానికి నాంది పలికిన నాయకుడున్నారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం సుందరయ్య జీవితంలో అత్యంత చారిత్రాత్మక అధ్యయనం మన్నారు. నిజాం నిరంకుశ పాలనకు భూస్వాముల వెట్టి చాకిరి వ్యవస్థకు వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి వినాదంతో కూలీ రైతులను సమీకరించి ఉద్యమాన్ని నడిపిన నాయకుడు అన్నారు. 1946 నుంచి 1951 వరకు సాగించిన పోరాటంలో అజ్ఞాత జీవితాన్ని గడిపిన ఆయన ఆశయాలను మాత్రం విడిచిపెట్టలేదు. రజాకార్ల అరాచకాలకు ఎదురొడ్డి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారన్నారు. ఆనాటి ప్రభుత్వం వేలాది మంది కమ్యూనిస్టు కార్యకర్తల పొట్టన పెట్టుకుందని,వారి బలిదానం త్యాగాల ఫలితంగా 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచారన్నారు. ఆలాటి గొప్ప నాయకున్ని కోల్పోవడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీవ్రని నష్టంన్నారు. కానీ ఆయన ఆశయాలు మాత్రం దూరం చేయలేక పోయాయి,డబ్బు కులం మతం కార్పొరేట్ ప్రభావం రాజకీయాలను శాసిస్తున్న ఈ రోజుల్లో సుందరయ్య లాంటి నాయకున్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువతరం ముందుకు సాగాలని కోరారు. సమసమాజ స్థాపన నిర్మాణం కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య, సీనియర్ నాయకులు నందిపాటి వెంకన్న,కామిండ్ల వెంకన్న,జిన్నా మాధవి, సిఐటియు నాయకులు జినక కృష్ణమూర్తి, సైదులు,చుక్క మల్లయ్య,జిన్నా ధనమ్మ, ఉపేంద్ర,గంగా,సావిత్ర, సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతి అమ్మవారి కి నవకలశ పంచామృత అభిషేకం

భువనగిరి మే 19(విజన్ ఆంధ్ర) : స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో మృగశిర నక్షత్రం పురస్కరించుకొని శ్రీ పద్మావతి అమ్మవారి కి నవకలశ పంచామృత అభిషేకాన్ని అర్చక స్వాములు ఘనంగా నిర్వహించారు.

గంటలకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధభరిత పుష్పమాలలతో అలంకరించారు. అనంతరం అర్చకులు శ్రీవారి అష్టలక్ష్మీ మండపంలో వేదమంత్రాలు, మంగళధ్వనుల మధ్య నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు ఈ వేడుకను తిలకించి ఆనందపరవశులయ్యారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.

తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు



దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

# రోడ్డెక్కిన రైతన్నలు జొన్న కొనుగోలు చేయాలనీ నిరసన

### - కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఫలితం శూన్యం..

సారంగాపూర్, మే 19 విజన్ ఆంధ్ర : మండల కేంద్రంలోని చేతికొచ్చిన జొన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని,కొనుగోలు కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ముందర నిర్మల్ స్వర్ణ రహదారిపై మంగళవారం సారంగాపూర్, అడెల్లి, జామ్, కౌట్ల, నాగపూర్,రవీంద్రనగర్, యాకర్పల్లి గ్రామాలకు చెందిన రైతులు రోడ్డుపై బైటయించి ఆందోళనలు చేపట్టారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికి గన్ని సంచులు అందుబాటులో లేవని, కొనుగోలుకు ఉన్నతాధికారులు నుంచి ఆదేశాలు రాలేదని అధికారులు చెబుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. గత నెల నుండి మార్కెట్ యార్డ్ కు తెచ్చిన పంటను కాంటా వేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు.

మండుటెండలో రైతులు రోడ్డెక్కి ధర్నా నిర్వహించగా ధర్నా విషయం తెలుసుకున్న తహసీల్దార్ విజయకాంత్ రావు ధర్నాకు మద్దతిస్తున్న బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ దేవి శంకర్ తో చరవాణిలో మాట్లాడుతూ జొన్న రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే పదివేల గన్ని బ్యాగులు ఇచ్చి తూకం మొదలు పెట్టాలని తహసీల్దార్ కు వివరించగా సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెల్లి రెండు రోజుల్లో కొనుగోలు జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగిందని బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ దేవి శంకర్ తెలిపారు.



## సింగరేణి కార్మిక సమస్యల పరిష్కారమే లక్ష్యం

### -కెంగర్ల మల్లయ్య



భూపాలపల్లి, మే 19 (విజన్ ఆంధ్ర ) సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నూతనంగా తెలంగాణ బొగ్గుగని కార్మిక సమాఖ్య (టీజీబీకేఎస్) ఆవిర్భవించిందని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కెంగర్ల మల్లయ్య తెలిపారు. భూపాలపల్లి కోల్‌బెల్ట్ ఏరియాలో ఆయన పర్యటించి ఎనిమిదవ ఇంక్లైన్ గనిలో కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం గనిలోని అధికారులను, సింగరేణి స్టోర్‌లోని కార్మికులను కలుసుకుని వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ, కార్మికులను కలిసిన ప్రతిచోటా అపూర్వ స్పందన లభించిందన్నారు. సింగరేణికి రావాల్సిన రూ.51 వేల కోట్లు అందకపోవడంతో సంస్థ ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కార్మికుల జీతాలు చెల్లించేందుకు కూడా సంస్థ బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొనడం దురదృష్టకరమన్నారు. సింగరేణికి రావాల్సిన బకాయిల సాధన కోసం ప్రభుత్వంపై పోరాట కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండ సంపత్, ముస్కె లక్ష్మణ్ , అనిల్, రాకేశ్ రెడ్డి, కిషన్, సాంబయ్య పాల్గొన్నారు

## రైల్వే డబ్లింగ్ ఇళ్ల స్థలాలకు గజాల్లో పరిహారం చెల్లించాలి



**-- సర్పంచ్ కు వినతి పత్రాన్ని అందజేస్తున్న భూ నిర్వాసితులు**

**-- ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేకూరుస్తాం : సర్పంచ్ మేదరి ప్రతాప్**

కారేపల్లి,మే20 (విజన్ ఆంధ్ర) : గతంలో ప్రకటించిన విధంగానే ఇళ్ల స్థలాలు కోల్పుతున్న వారందరికి గజాల చొప్పున పరిహారం చెల్లిస్తేనే తమకు న్యాయం జరుగుతుందని సింగరేణి గ్రామానికి చెందిన భూ నిర్వాసితులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం గ్రామపంచాయతీ సర్పంచ్ మేదరి ప్రతాప్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సింగరేణి గ్రామంలో రెండవ వార్డు పరిధిలో రైల్వే డబ్లింగ్‌లో భాగంగా ఇళ్ల స్థలాలు కోల్పుతున్నామనీ,ఆ ఇళ్ల స్థలాలకు గజానికి రూ.6300 ప్రకటించారన్నారు. ఈ యొక్క భూ సేకరణలో కొందరి ఇల్లు మరికొందరి ఇల్లు మినహా ఆ ఇళ్లకు సంబంధించిన స్థలాలు మాత్రమే సేకరించారనీ, గత 70 సంవత్సరాలుగా ఇళ్ల స్థలాలుగానే ఉన్నాయనీ,వాటికి గజాల చొప్పున చెల్లిస్తేనే మాకు న్యాయం జరుగుతుందనీ తమకు న్యాయం జరిగేలా చూడాలని సర్పంచ్ ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సర్పంచ్ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి బాధితులకు తగు న్యాయం చేకూరేలా చేస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో శాదిక్ అలీ,తుమ్మలపల్లి కోటేశ్వరరావు,పరిటాల రవి,పాషా ఉన్నారు.

## నర్మెటలో రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల మార్గదర్శనం

### - రమాదేవి, వ్యవసాయ శాస్త్రవేత్త



నంగునూరు, మే 19 విజన్ ఆంధ్ర : వివిధ పంటల సాగులో సిఫారసు మేరకే ఎరువులను వాడాలని వ్యవసాయ శాస్త్రవేత్త రమాదేవి రైతులకు సూచించారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో మంగళవారం తోర్నాల వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త ఎ.రమాదేవి మాట్లాడుతూ వివిధ పంటల లో సిఫారసు మేరకు యూరియా వాడకం, నేల సంరక్షణ పద్ధతులు, పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత, సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కలిగించారు. అనంతరం వ్యవసాయ బోధనా సహాయకుడు సురేందర్ రైతులు విత్తనాలు కొన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వరి సన్న రకాలు కెఎన్ఎం-1638, బీపీటీ-5204, డబ్ల్యూజీఎల్-44, డబ్ల్యూజీఎల్ 962, ఆర్ఎన్ఆర్15048 వంటివి బోనస్ రకాలని చెప్పారు. వివిధ పంటల్లో సాగు నీటిని ఆదాపై అవగాహన కల్పించారు. వ్యవసాయ విస్తరణ అధికారి ఎ.పవన్ మాట్లాడుతూ వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన సలహాలు సూచనలు పాటించి రైతులు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ శనిగరం బాబు, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ ఎన్నికలపై బీజేపీ నజర్

### బూత్ స్థాయి బలోపేతమే లక్ష్యం



కుత్బుల్లాపూర్, మే 19 (విజన్ ఆంధ్ర): రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేయడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శ్రేణులు కదలాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల సన్నాహకాల్లో భాగంగా బుధవారం ఆయన ఆధ్వర్యంలో పార్టీ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జీహెచ్ఎంసీ ఎన్నికల సెంట్రల్ అబ్జర్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు, మోర్చా అధ్యక్షులు, ముఖ్య నాయకులతో రాబోయే ఎన్నికల వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు.

?ప్రజాక్షేత్రంలోకి కేంద్ర ప్రభుత్వ సుపరిపాలన

?సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సుపరిపాలన, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపకూ తీసుకెళ్లాలని క్యాడర్‌కు దిశా నిర్దేశం చేశారు.?"దేశమే ప్రథమం అనే భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలి అని" బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. ఈ కీలక సమావేశంలో బూత్ స్థాయిలో కమిటీలను బలోపేతం చేయడం, సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడం, ఎన్నికల కార్యాచరణను సమర్థవంతంగా క్షేత్రస్థాయిలో అమలు చేయడం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ కార్యకర్తలే అసలైన బలమని, వారంతా ప్రజల్లోకి చురుకుగా వెళ్లి కేంద్ర ప్రభుత్వ ప్రయోజనాలను వివరించాలని నాయకులు స్పష్టం చేశారు. ఈ సన్నాహక సమావేశంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పద్మయ్య, గిరి వర్ధన్, తేజ ప్రసన్న, సీనియర్ నాయకుడు బాలచందర్, మల్కాజిగిరి పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావుతో పాటు వివిధ డివిజన్ల అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మొక్కజొన్న బస్తాల దిగుమతి వేగవంతం చేయాలి

### కారేపల్లి జిన్నింగ్ మిల్లులో స్థానిక రైతులకు అవకాశం ఇవ్వాలి - రైతు సంఘం



కారేపల్లి,మే 20(విజన్ ఆంధ్ర) : ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన మొక్కజొన్న బస్తాల దిగుమతిలో తీవ్ర జాప్యం జరుగుతుందని దానిని నివారించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ లు డిమాండ్ చేశారు. మంగళవారం కారేపల్లిలోని జిన్నింగ్ మిల్లులో మొక్కజొన్న బస్తాల స్టాక్ పాయింట్ ను రైతు సంఘం నాయకులు పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులతోపాటు దిగుమతి పాయింట్ లో ఉన్న సమస్యలు తెలుసుకున్నారు. రైతులు,వాహనాల డ్రైవర్లతో రైతు సంఘం నేతలు మాట్లాడారు. సొసైటీ అధికారులతో చర్చించారు. రైతుల ఇబ్బందులు కలగకుండా చూడాలని స్థానిక అధికారులను కోరారు. ఈసందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ కారేపల్లి జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన మొక్కజొన్న బస్తాల స్టాక్ పాయింట్‌లో స్థానిక రైతుల ట్రాక్టర్లు,లారీలు కి కూడా అవకాశం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ శాఖల అధికారుల మధ్య సమన్వయం,అవగాహన లేకపోవడంతో మొక్కజొన్న బస్తాలు దిగుమతి కేంద్రాల్లో రైతులు,లారీ,ట్రాక్టర్ల డ్రైవర్లు రోజుల తరబడి తీవ్ర ఇక్కట్లు గురవుతున్నారన్నారు. దిగుమతి పాయింట్ వద్ద కనీసం మంచినీరు కూడా అందుబాటులో లేదన్నారు. ఏక కాలంలో ఎక్కువ పాయింట్ల లో దిగుమతిలు చేయాలని సూచించారు. ఒక్కో పాయింట్ పూర్తి గా నిండిన తర్వాత మరో పాయింట్ దిగుమతి కి అవకాశం ఇవ్వడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మొక్కజొన్న కొనుగోళ్లపై స్థానిక ఎమ్మెల్యే ప్రతి రోజు సమీక్షించాలని కోరారు. ఈ సందర్భంగా జిన్నింగ్ మిల్లుకు వచ్చిన మార్క్‌ఫెడ్ డీయం కు సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం కారేపల్లి మండల అధ్యక్షులు ముండ్ల ఏకాంబరం, కార్యదర్శి వజ్జా రామారావు,సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,రైతులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు....

# రైతు జీవనాధారం బలి

### రూ.70 వేల ఎద్దు మృతి.. కన్నీరుమున్నీరైన రైతు జహంగీర్

మర్పల్లి, మే 19 (విజన్ ఆంధ్ర) వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని భూచన్‌పల్లి గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన ఉరుములతో కూడిన వర్షంలో పిడుగు పడి ఓ రైతు ఎద్దు మృతి చెందిన ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. గ్రామానికి చెందిన దూదేకుల జహంగీర్ వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.సోమవారం ఉదయం పశువులను మేతకు తీసుకెళ్లిన ఆయన సాయంత్రం సమయంలో పొలం వద్ద ఉన్న పశువుల పాకలో ఎద్దులను కట్టేశాడు. రాత్రి ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురవగా పిడుగు పడటంతో సుమారు రూ.70 వేల విలువైన ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు.వ్యవసాయ పనులకు ప్రధాన ఆధారంగా ఉన్న ఎద్దు మృతి చెందడంతో రైతు జహంగీర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. "వ్యవసాయంపైనే మా కుటుంబ జీవనం ఆధారపడి ఉంది. ఎద్దు లేకుండా నా బ్రతుకు ఎలా సాగుతుంది" అంటూ కన్నీరు పెట్టుకున్నాడు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం మంజూరు చేసి తన కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులను ఆయన వేడుకున్నాడు.



## జిన్నింగ్ మిల్లు స్టాక్ పాయింట్‌లో మండల రైతులకు అవకాశం కల్పించాలి

### -- మొక్కజొన్న స్టాక్ పాయింట్లను తనిఖీ చేసిన డీఎం



కారేపల్లి,మే 20(విజన్ ఆంధ్ర) : జిన్నింగ్ మిల్లు స్టాక్ పాయింట్‌లో కారేపల్లి మండల రైతులకు అవకాశం కల్పించాలనిసొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు బొంతు రాంబాబు,దుగ్గి కృష్ణ,లు డీఎంను కోరారు.కారేపల్లి మండలంలోని మొక్కజొన్న స్టాక్ పాయింట్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్కెటింగ్ శాఖ డీఎం జె.నరేందర్ మంగళవారం తనిఖీ చేశారు. అప్పాయిగూడెం గోదాం,జిన్నింగ్ మిల్ స్టాక్ పాయింట్లను డీఎం పరిశీలించారు.సోమవారం రాత్రి కారేపల్లిలో రైతులు ఆందోళనకు దిగటంతో విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ రైతు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. కారేపల్లి మండల రైతుల మొక్కజొన్నను స్థానికంగానే దిగుమతి చేయటానికి అవకాశాలు పరిశీలించాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు.కలెక్టర్ ఆదేశాలతో మార్కెటింగ్ డీఎం గోదాంలను పరిశీలించారు. డీఎం వెంట సొసైటీ కార్యదర్శి బొల్లు హనుమంతరావు,మార్కెటింగ్ శాఖ సిబ్బంది ఉన్నారు.

## ఉషోదయ కాలనీలో త్రుటిలో తప్పిన ప్రాణాపాయం:

### - రన్నింగ్ కారులో అకస్మాత్తుగా మంటలు!

### - బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పిన బీజేపీ రాష్ట్ర నేత రావుల శేషగిరి



కుత్బుల్లాపూర్, మే 19 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం ఉషోదయ కాలనీ ఫేజ్-2 ప్రధాన రహదారిపై మంగళవారం భారీ ప్రమాదం త్రుటిలో తప్పింది. రోడ్డుపై వెళ్తుండగా ఒక కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి, చూస్తుండగానే వాహనం పూర్తిగా దగ్ధమైంది. సమయస్ఫూర్తితో కారులో ఉన్నవారు వెంటనే కిందకు దూకేయడంతో పెద్ద ప్రాణాపాయం తప్పింది. కారు ఇంజిన్ నుండి ఒక్కసారిగా పొగలు, మంటలు రావడాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అయితే ఫైర్ ఇంజిన్ ఘటనా స్థలానికి చేరుకునే లోపే మంటలు తీవ్రరూపం దాల్చి కారు పూర్తిగా కాలిబూడిదైంది. అనంతరం రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు.

ప్రమాద స్థలాన్ని సందర్శించిన రావుల శేషగిరి

రన్నింగ్ కారులో మంటలు చెలరేగిన విషయం తెలియగానే భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్, గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాద తీవ్రతను, కాలిపోయిన వాహనాన్ని ఆయన పరిశీలించారు.?"ప్రమాదం జరిగిన వెంటనే కారులో ఉన్నవారు చాకచక్యంగా బయటపడటం వల్ల పెద్ద ప్రాణనష్టం తప్పింది. బాధితులకు దేవుడి ఆశీస్సులు, కాలనీవాసుల సమయస్ఫూర్తి తోడవ్వడం వల్లే అంతా సురక్షితంగా ఉన్నారు అని మాజీ కార్పొరేటర్"రావుల శేషగిరి అన్నారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గురైన కుటుంబ సభ్యులను శేషగిరి పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. కాలనీల్లో ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు స్థానికులు అప్రమత్తంగా ఉండాలని, తక్షణమే అధికారులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. బాధితులకు అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# బ్యాంకుల ద్వారా విస్తృత స్థాయిలో రుణాలు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలి

### - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

జయశంకర్ జిల్లా భూపాలపల్లి మే 19 (విజన్ ఆంధ్ర )జిల్లాలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక క్రెడిట్ ప్రణాళిక 3210.51 కోట్లు నిర్దేశించినట్లు జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ తెలిపారు. ఐడిఓసి కార్యాలయంలో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో డిసిసి, డీఎల్ఆర్సీ మరియు 2026-27వార్షిక రుణ ప్రణాళిక కార్యక్రమాలపై బ్యాంక్ కంట్రోలర్లు, డిఆర్డీఓ, ఎస్సి, ఎస్టీ, బిసి, మెప్మా తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం మరియు అనుబంధ రంగాల అభివృద్ధికి బ్యాంకుల ద్వారా విస్తృత స్థాయిలో రుణాలు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ఫార్మ్ క్రెడిట్ కింద పంట ఉత్పత్తి, నిర్వహణ, మార్కెటింగ్ కోసం రూ. 1273.51 కోట్లు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు టర్మ్ లోన్ల రూపంలో రూ. 762.61 కోట్లు కేటాయించగా, మొత్తం వ్యవసాయ రుణ సామర్థ్యం రూ. 2341.31 కోట్లుగా నిర్ణయించబడినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు రూ. 112.89 కోట్లు, విద్యకు రూ. 19.77 కోట్లు, గృహ నిర్మాణానికి రూ. 82.00 కోట్లు, పునరుత్పాదక శక్తి రంగానికి రూ. 1.44 కోట్లు, ఇతర రంగాలకు రూ. 19.80 కోట్లు, సామాజిక మౌలిక వసతులకు రూ. 22.28 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. మొత్తం ప్రాధాన్య రంగాలకు



రూ. 2599.49 కోట్లు, ప్రాధాన్యేతర రంగాలకు రూ. 611.02 కోట్లు కేటాయించబడగా, మొత్తం వార్షిక క్రెడిట్ ప్రణాళిక పరిమాణం రూ. 3210.51 కోట్లుగా నిర్ణయించబడినట్లు కలెక్టర్ వివరించారు.జిల్లా అభివృద్ధికి బ్యాంకులు, అధికారులు సమన్వయంతో పని చేసి ఈ లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా, రైతు భీమా, ఉపాధి హామీ పథకం తదితర నిధులు నిలుపుదల చేస్తున్నారని ప్రభుత్వం ఇచ్చే చేయొద్దని సూచించారు. స్వయం ఉపాధికి అందించే యూనిట్లలో పాడి పరిశ్రమకు సంబంధించి స్థానికంగా కినుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర ప్రాంతాల నుండి తీస్తున్న యూనిట్లు ఇక్కడి వాతావరణాన్ని తట్టుకోలేక తక్కువ పాలు ఇస్తున్నాయని, కొన్ని చనిపోతున్నాయని మార్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పంట రుణాలు బాకి ఉన్న రైతుల జాభితా ఇస్తే అవగాహన కల్పించి రికవరీ అయ్యేలా చర్యలు తీసుకుంటామని సూచించారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని బ్యాంకర్లు, విద్యా, వైద్య రంగాలకు సహకరించాలని తెలిపారు. అజాంనగర్, చల్లగరిగే, కొడవటంచ, గన్పూర్ లలో బ్యాంక్ బ్రాంచ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, ఆర్బిఐ ఎల్డిఓ యశ్వంత్ సాయి, నాబార్డ్ డీడీఎం టిసి రవి మున్సిపల్ చైర్ పర్సన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, డిఆర్డిఓ బాల కృష్ణ, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, డి టి డబ్ల్యూ ఓ నాగ సాగర్, బ్యాంక్ కంట్రోలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మేడికుంట చెరువుకు విముక్తి

**-గుర్రపుడెక్క తొలగింపుపై ప్రశంసల జల్లు!**

**-వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని స్థానికుల డిమాండ్**

**-సీఎంఓ, హైడ్రా, మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు**

నిజాంపేట్, మే 19 (విజన్ ఆంధ్ర): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ మేడికుంట చెరువుకు ఎట్టకేలకు గుర్రపుడెక్క సమస్య నుండి విముక్తి లభించింది. గత కొంతకాలంగా చెరువును కమ్మేసి, స్థానికులకు తీవ్ర ఇబ్బందిగా మారిన గుర్రపుడెక్కను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) అధికారులు యుద్ధప్రాతిపదికన తొలగించారు. ఈ సానుకూల చర్యపై స్థానిక ప్రజలు, ప్రగతినగర్ ఆలయాల అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో స్పందించి చెరువును శుభ్రం చేయించిన తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం (ంవశ్రీఖఅస్త్రుఖు జమీా), నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్, హైడ్రా (న్ణ=ూాూ) యంత్రాంగానికి స్థానికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

?సుందరీకరణ పనులు చేపట్టాలి: వాకింగ్ ట్రాక్ ప్రధాన డిమాండ్

?చెరువును శుభ్రం చేయడంపై సంతోషం వ్యక్తం చేస్తున్న స్థానికులు, ఇదే ఉత్సాహంతో చెరువు చుట్టూ సుందరీకరణ పనులు చేపట్టాలని కోరుతున్నారు. ముఖ్యంగా ప్రగతినగర్, నిజాంపేట్ పరిసర ప్రాంతాల ప్రజలు, వృద్ధులు, మార్నింగ్ వాకర్స్ కోసం మేడికుంట చెరువు చుట్టూ ఒక ఆహ్లాదకరమైన 'వాకింగ్ ట్రాక్' ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. చెరువు కట్టను పటిష్టం చేసి, లైటింగ్, కూర్చునేందుకు వీలుగా బెంచీలు ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం మరింత పచ్చదనంతో వికసిస్తుందని అభిప్రాయపడుతున్నారు.

?రాజకీయ పక్షాల మద్దతు – అధికారుల చొరవ

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని నిజాంపేట్, బాచుపల్లి, దుండిగల్ మున్సిపాలిటీల్లో ప్రజా సమస్యల పరిష్కారంపై రాజకీయ వర్గాల్లోనూ చర్చ నడుస్తోంది. మేడికుంట చెరువు పునరుద్ధరణ విషయంలో స్థానిక కాంగ్రెస్, బీజేపీ నేతలు కూడా చొరవ చూపారు. బిజెపి సీనియర్ నాయకులు నారపరాజు రాంచందర్ రావు, ఆకుల సతీష్ (బీజేపీ కుత్బుల్లాపూర్) తదితరులు క్షేత్రస్థాయి సమస్యలపై నిరంతరం గళమెత్తుతుండటంతో పాటు, స్థానిక మున్సిపల్ యంత్రాంగం కూడా వేగంగా స్పందించడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుర్రపుడెక్కను తొలగించినందుకు ధన్యవాదాలు తెలుపుతూనే, త్వరలోనే వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కుత్బుల్లాపూర్ టైమ్స్ వేదికగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను స్థానిక నివాసితులు కోరుతున్నారు.



### ఎమ్మెల్యే కుంభం సహకారంతో వార్డులో

# అభివృద్ధి కార్యక్రమాలు

### –కౌన్సిలర్ బెండే స్వరూప లాల్ రాజ్

భువనగిరి మే 19(విజన్ ఆంధ్ర): భువనగిరి పట్టణంలోని 25 వ వార్డులో పలు సమస్యలను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు మున్సిపల్ అధికారులతో కలిసి పరిష్కరించడం జరిగిందని, అందులో భాగంగా నీటి సమస్య తలెత్తకుండా ఎమ్మెల్యే సహకారంతో బోరు వేయించడం జరిగిందని వార్డ్ కౌన్సిలర్ బెండే స్వరూప లాల్ రాజు తెలిపారు. వాడు ప్రజలకు తాను ఎప్పుడు అందుబాటులో ఉంటానని ఇలాంటి సమస్య ఎదురైనా తనకు ఫోన్ చేయాలని ఆమె తెలిపారు. రానున్న రోజులలో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి పరచుటకు ఎమ్మెల్యే సహకారంతో ముందుకు సాగుతానని తెలిపారు. అందులో భాగంగా ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ చేతుల మీదగా బోర్ వేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డ్ కౌన్సిలర్ బెండ స్వరూప లాల్ రాజ్ , వార్డ్ ప్రజలు పాల్గున్నారు

# హత్యాయత్నం కేసులో ఇద్దరికి 7 ఏళ్ల జైలు

బెల్లంపల్లి మే 19 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలో జరిగిన హత్యాయత్నం కేసులో ఇద్దరు నిందితులకు మంచిర్యాల కోర్టు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.14 వేల జరిమానా విధించింది.

వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు కథనం ప్రకారం..

పట్టణం బజారు ఏరియాలోని మెడికల్ షాపు యజమానులు సురేష్‌కుమార్ శర్మ, సుభాష్ చంద్ర శర్మపై బాలరాం కుమార్ చౌబే, ప్రీతం ఠాకూర్ తదితరులు రాడ్లు, కట్టెలతో దాడి చేశారు. ఈ ఘటనలో ఇద్దరికీ తలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు బెల్లంపల్లి 1 టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణ అనంతరం నేరం రుజువుకావడంతో మంచిర్యాల అదనపు అసిస్టెంట్ జడ్జి శ్రీ రామమోహన్‌రెడ్డి నిందితులు బాలరాం కుమార్ చౌబే, ప్రీతం ఠాకూర్‌లకు 7 ఏళ్ల జైలు శిక్ష, రూ.14 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంది రవీందర్ వాదనలు వినిపించారు.



నేరం రుజువు చేయడంలో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడంలో సహకరించిన పోలీసు అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

# ప్రపంచ కుటుంబ వైద్యుల దినోత్సవం సందర్భంగా సాయి భోజన్



బెల్లంపల్లి మే 19 విజన్ ఆంధ్ర : ప్రపంచ కుటుంబ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.


ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్–రాజేశ్వరి మాట్లాడుతూ "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం.. అన్నదానంతో తృప్తిపరుద్దాం" అని పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు, రాజేశ్వరి జేరిపోతుల,చంద్రకళ ఒడ్డూరి రాజకుమారి,సేవకులు పోతురాజుల తిరుపతి, ఉప్పట్ల భీమయ్య,తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.

# అమీర్ బస్తీ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి

**- జలమండలి జనరల్ మేనేజర్, ఐల కమిషనర్‌లకు వినతి పత్రం సమర్పణ**

**- సామాజిక కార్యకర్తలు శ్యామ్, విజయ్ భాస్కర్ రెడ్డి చొరవ**

?కుత్బుల్లాపూర్, మే 19 (విజన్ ఆంధ్ర): సాయిబాబా నగర్ 292 డివిజన్ పరిధిలోని అమీర్ బస్తీలో గత నెల రోజులుగా తీవ్ర రూపం దాల్చిన డ్రైనేజీ సమస్యపై సంబంధిత ఉన్నతాధికారులకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న నరకప్రాయమైన ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని సామాజిక కార్యకర్తలు శ్యామ్, విజయ్ భాస్కర్ రెడ్డి అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు హైదరాబాద్ జలమండలి జనరల్ మేనేజర్ ని, ఐల కమిషనర్ ని, అలాగే కొంపల్లి మున్సిపాలిటీ డివిజనల్ ఇంజనీర్ ని స్వయంగా కలిసి అమీర్ బస్తీలో ప్రజలు పడుతున్న దుస్థితిని కూలంకషంగా వివరించారు. ఈ మేరకు వారు అమీర్ బస్తీలో ఐల పరిధిలోకి వచ్చే మూడు ప్రధాన మాన్హోల్స్ పూర్తిగా పగిలిపోవడం వల్లే డ్రైనేజీ నీరంతా రోడ్లపైకి పొంగిపొర్లుతోందని శ్యామ్, విజయ్ భాస్కర్ రెడ్డి అధికారులకు ఆధారాలతో సహా వివరించారు. దీనివల్ల బస్తీ అంతా దుర్వాసన వెదజల్లుతూ, స్థానికులు, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక కార్యకర్తల ఫిర్యాదుతో




స్పందించిన అధికారులు ప్రస్తుతం డ్రైనేజీ లీకేజీని తాత్కాలికంగా క్లియర్ చేసినప్పటికీ, సమస్య మళ్లీ మొదటికి రాకుండా ఉండాలంటే పగిలిపోయిన ఆ మూడు మాన్హోల్స్‌కు వెంటనే శాశ్వత ప్రాతిపదికన రిపేర్లు చేపట్టాలని వారు కోరారు. ఈ సమస్యపై ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారని, త్వరగతిన నిధులు మంజూరు చేసి, మాన్హోల్స్ మరమ్మతు పనులు పూర్తి చేస్తామని, అమీర్ బస్తీ ప్రజల ఇబ్బందులను శాశ్వతంగా తొలగిస్తామని హామీ ఇచ్చినట్లు సామాజిక కార్యకర్తలు బల్లెం శ్యామ్, విజయ్ భాస్కర్ రెడ్డి తెలిపారు.



## హక్కుల సాధనకు ఐకేపీ వివోఏల ఉద్యమం

### గౌరవ వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్

మర్పల్లి, మే 19 (విజన్ ఆంధ్ర)వీవోఏల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హక్కుల సాధన కోసం ఐకేపీ వీవోఏలు సోమవారం నుంచి ఉద్యమ బాట పట్టారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం ముందు మండల అధ్యక్షుడు కే. నర్సింలు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజాసేవ చేస్తూ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న వీవోఏలకు ప్రభుత్వం తగిన గౌరవ వేతనం చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. తక్కువ వేతనాలతో అధిక పని భారం మోస్తున్న వీవోఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.గ్రామీణ అభివృద్ధిలో వీవోఏల పాత్ర ఎంతో కీలకమని, అయినప్పటికీ వారికి సరైన గుర్తింపు, భద్రత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్ సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వీవోఏలు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## నిరుపేద బాలికలకు సువర్ణావకాశం..

### - కేజీబీవీలో ప్రవేశాలు ప్రారంభం
### - ప్రత్యేక అధికారి కడతల పద్మ



నంగునూరు, మే19 విజన్ ఆంధ్ర : నంగునూరు మండల పరిధిలోని నర్మెటలోని కేజీబీవీలో ఆరవ తరగతి నుండి ఎనిమిదవ తరగతితో పాటు ఇంటర్ ప్రథమ సంవత్సరం బిపిసి గ్రూపులో సీట్ల భర్తీ కోసం ప్రవేశ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేక అధికారి కడతల పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుందన్నారు. నిరుపేద బాలికలకు మంచి అవకాశమని అన్నారు. మౌలిక వసతులతో కూడిన వసతి గృహం విద్యార్థినులకు అన్నిరకాల వసతులు ఉన్నాయన్నారు. మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన భోజనం, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో విద్యా బోధన నిర్వహిస్తామన్నారు. పరిసర ప్రాంతాల వారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఫిర్యాదులపై తక్షణ స్పందించాలి

### ప్రజల్లో నమ్మకం పెంచాలి: సీపీ అంబర్ కిషోర్ ఝా



బెల్లంపల్లి, మే 19 విజన్ ఆంధ్ర : బాధితులు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి సత్వర న్యాయం జరుగుతుందనే నమ్మకం కల్పించాలని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.

బెల్లంపల్లి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీపీ ఆయన స్టేషన్ పనితీరు, రికార్డులు, పెండింగ్ కేసులు, రౌడీషీటర్లు, అనుమానితుల వివరాలను పరిశీలించారు.

ముందుగా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న సీపీ అంబర్ కిషోర్ ఝా కు అధికారులు మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. సీపీ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.

పెట్రోలింగ్, వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ విజిబుల్ పోలీసింగ్ చేపట్టాలని, కానిస్టేబుళ్లు తమకు కేటాయించిన గ్రామాలు, కాలనీల్లో ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్,బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, సీఐ లు శ్రీనివాస్ రావు, హనోక్, ఎస్సై లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



లింగాల గణపురం మే 19 : (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని మాణిక్యపురం గ్రామంలో తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు లింగాల ఘనపురం మండలం లోని మాణిక్య పురం ఐకెపి సెంటర్ ని సందర్శించి అక్కడ రైతుల తో ఆప్యాయముగా ముచ్చటించారు.. ఇందులో భాగంగా రైతులు తమ వడ్లు అమ్ముకోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నాము అని, సరి అయిన సమయం లో కాంటా కావడం లేదు అని, లోడ్ తీసుకొని వెళ్లే లారీ లు సరిగ్గా రావడం లేదు అని తెలంగాణ తొలి ఉప ముఖ్య మంత్రి డాక్టర్ రాజయ్య కు రైతులు వివరించారు.... దీనికి స్పందించి న డాక్టర్ రాజయ్య రైతులు పండించిన వడ్లను వెంటనే కొనుగోలు చేసి, త్వరగా వారి అకౌంట్ లోకి డబ్బులు వేయాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసాడు... లేనిచో బిఆర్ఎస్ తరుపున రైతుల గురించి ఉద్యమం చేసి ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ను మెడలు వంచుతామణి సూటిగా చెప్పాడు.. అలాగే మొన్న డిజిల్ పోసుకొని ఆత్మ హత్యాప్రయత్నం చేసిన తిరుమలేష్ ఇంటికి వెళ్లి, తనను పలకరించి ధైర్యం చెప్పాడు.. రాబోయేది మళ్ళీ మన బిఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ మళ్ళీ సీఎం అవుతాడు.. రైతులు ఎవరూ తొందర పడి ఆత్మ హత్యలు చేసుకోవడానికి ప్రయత్నం చేయొద్దు అని, బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను కడుపులో పెట్టుకొని చూసుకుంటది అని ధైర్యం చెప్పాడు..

ఈయొక్క కార్యక్రమం లో మండల పార్టీ కన్వీనర్ చౌదరి పల్లి శేఖర్, మాజీ మండల అధ్యక్షులు వీరన్న, బండ చంద్రమౌళి, ఉడుగుల భాగ్య లక్ష్మి, అబ్బీద్,పుట్ట సిద్దులు, డ్యాగల శివకుమార్, బండ చంద్రమౌళి, చౌదరపెల్లి చందు, బాల మల్లేశం, చౌదరి పల్లి రోషయ్య, రాగం గణేష్, నల్లగొండ నవీన్, తదితర బిఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు

# పోలీసుల చర్యలు తీసుకుంటే మా అమ్మ బతికి ఉండేది.

### తల్లి మృతితో కుమారుడు సందీప్ విలపన
### న్యాయం కోసం కుటుంబం పోరాటం

షాద్ నగర్, విజన్ ఆంధ్రా మే19:-- పోలీసులు మా ఫిర్యాదును సీరియస్‌గా తీసుకుని ఉంటే.. ఈరోజు మా అమ్మ బ్రతికే ఉండేదంటూ తల్లి మృతదేహం ఎదుట కన్నీటి పర్యంతమైన దళిత యువకుడు ఎద్దు సందీప్ ఆవేదన అక్కడున్న ప్రతి ఒక్కరినీ కలచివేసింది. కొందుర్గు మండలం తంగెళ్లపల్లి గ్రామానికి చెందిన చెన్నమ్మ ఉరి వేసుకుని మృతి చెందిన ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. తల్లి మృతికి కారణం పోలీసుల నిర్లక్ష్యమేనని కుటుంబ సభ్యులు ఆరోపిస్తుండగా... ఈ ఘటన ఇప్పుడు రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. బాధిత కుటుంబాన్ని బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు తంగెళ్లపల్లి రామకృష్ణ తదితరులు పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

నా లాంటి పరిస్థితి ఇంకెవరికి రావొద్దు

మీడియా ముందు మాట్లాడిన ఎద్దు సందీప్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. వేము ముందే ఫిర్యాదు చేశాం.. పోలీసులను ఆశ్రయించాం.. కానీ ఎవరూ పట్టించుకోలేదు. న్యాయం జరిగి ఉంటే మా అమ్మ చనిపోయేది కాదంటూ విలపించాడు. తన తల్లి మరణం వెనుక ఉన్న కారణాలపై సమగ్ర విచారణ జరగాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అతను డిమాండ్ చేశాడు. ఇలాంటి పరిస్థితి మరే కుటుంబానికీ రాకూడదంటూ కన్నీటి స్వరంతో చేసిన వ్యాఖ్యలు అక్కడి వారిని కదిలించాయి.

ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయిస్తా : విష్ణువర్ధన్ రెడ్డి

ఈ ఘటనపై స్పందించిన బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతానని స్పష్టం చేశారు. "పిటిషన్ ఇచ్చినా స్పందించని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే ఎస్సీ కమిషన్‌తో పాటు ఉన్నతాధికారులను ఆశ్రయిస్తానని హెచ్చరించారు. బాధితులకు అండగా నిలవాల్సిన సమయంలో రాజకీయ ఒత్తిడులకు లోనై వ్యవహరించడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. పోలీసుల వ్యవస్థ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి గానీ, నిర్లక్ష్యానికి ప్రతీకగా మారకూడదన్నారు.

రాజకీయాలు శాశ్వతం కావు: రామకృష్ణ

బిఆర్ఎస్ నేత తంగెళ్లపల్లి రామకృష్ణ మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. రాజకీయాలు శాశ్వతం కావు.. కానీ ఒక కుటుంబం కోల్పోయిన ప్రాణం తిరిగి రాదన్నారు. చెన్నమ్మ ఇచ్చిన ఫిర్యాదుపై వెంటనే స్పందించి ఉండి ఉంటే ఈ విషాదం జరిగేది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామస్థాయి రాజకీయ ప్రభావాలు, పలుకుబడులు న్యాయాన్ని అడ్డుకోవడం బాధాకరమని పేర్కొన్నారు. గ్రామాల్లో రాజకీయ కక్షలు, ఒత్తిడులు సామాన్య ప్రజల జీవితాలను నాశనం చేసే స్థాయికి వెళ్లకూడదని, అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి ఇలాంటి ఘటనలపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ ఘటన తర్వాత గ్రామంలో ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదు చేసిన బాధితులను సమయానికి ఆదుకోలేకపోతే ప్రజలు ఎవరిని ఆశ్రయించాలనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. చెన్నమ్మ మృతి కేవలం ఒక కుటుంబ విషాదం మాత్రమే కాకుండా... ఫిర్యాదులను నిర్లక్ష్యం చేసినప్పుడు ఎంతటి దుష్పరిణామాలు ఎదురవుతాయో గుర్తు చేస్తున్న సంఘటనగా స్థానికులు అభిప్రాయపడుతున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందా..? పోలీసు వ్యవస్థపై వచ్చిన ఆరోపణలపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారు..? అనే ప్రశ్నలకు సమాధానం కోసం ఇప్పుడు గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్నారు.



# పాఠశాల సమీపంలో మొబైల్ టవర్ నిర్మాణం ఆపాలని గ్రామస్తుల వినతి

నంగునూరు మండలం మే 19 విజన్ ఆంధ్ర : సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం బద్దిపడగా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమీపంలో నిర్మిస్తున్న ఎయిర్‌టెల్ మొబైల్ టవర్‌ను వెంటనే నిలిపివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పంచాయితీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. చిన్నారులు చదువుకునే పాఠశాల పక్కనే మొబైల్ టవర్ ఏర్పాటు చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. టవర్ నుంచి వెలువడే రేడియేషన్ కారణంగా విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిబంధనల ప్రకారం పాఠశాలకు దూరంగా టవర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు గొడుగు మహేష్, ఉప్పర వినయ్ కుమార్, వడ్లూరి నరేష్, గుగులోత్ సాయి కుమార్, భూక్యా సంతోష్, బండి రాజు, మాలోత్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీర్ల

భువనగిరి మే 19(విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనకు కొత్త అర్థం తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ నాయకత్వంలో ప్రతి సంక్షేమ పథకాన్ని పారదర్శకంగా ప్రజలకు అందిస్తోందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యవర్తులు, పైరవీలు, కమిషన్లకు తావులేకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సహాయం నేరుగా అందేలా చర్యలు కొనసాగుతున్నాయి అని తెలిపారు. పెన్షన్, రేషన్ కార్డు, సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల కోసం ఎవరైనా డబ్బులు అడిగినా, కిరాయిల పేరుతో ఇబ్బంది పెట్టినా వెంటనే అధికారులకు లేదా ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇది ప్రజల ప్రభుత్వం,
మీ హక్కు మీ చేతికే చేరే ప్రభుత్వం అని అన్నారు.
లక్షల రూపాయల సహాయం అందిస్తున్న ప్రభుత్వం, మధ్యలో ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదు అని అన్నారు.
ప్రజల కష్టాలు తెలుసుకుని సేవ చేయడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తూ, పారదర్శక పాలనతో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.

# వర్గ పోరాటాల మార్గదర్శి పుచ్చలపల్లి సుందరయ్య

## - ఎండి జహంగీర్




భువనగిరి మే 19(విజన్ ఆంధ్ర): గ్రామీణ పేదలు ఐక్యం కావాలి అని ,వర్గ పోరాటాల మార్గదర్శి పుచ్చలపల్లి సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ప్రజా పోరాటాల్లో పాల్గొనాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవనంలో సుందరయ్య 41 వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, అనంతరం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు 12వేల హామీ నెరవేర్చాలి అని, భువనగిరి తాలూకా ప్రాంతంలో 2వేల ఎకరాలు భూ పంపిణీ కమ్యూనిస్ట్ ల పోరాట ఫలితం అని ,నాడు వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి సుందరయ్య చేసిన ఉద్యమం త్యాగం మరువలేనిది అని గుర్తు చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనేక రకాల ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ మహిళా యువజన విద్యార్థి వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందని, పేదలకు పెనుశాపం బీజేపీ పాలనా విధానాలు ఉన్నాయని అన్నారు. సుందరయ్య జీవితాన్ని నేటి తరం రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వీరితోపాటు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటి సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, రాంబాబు, సర్వమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యాదవ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షునిగా సందీప్ యాదవ్



స్టేషన్ ఘన్‌పూర్, మే 19, (విజన్ ఆంధ్ర) : యాదవ చైతన్య వేదిక జనగామ జిల్లా అధ్యక్షునిగా చిల్పూరు మండలంలోని శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన అసరి సందీప్ యాదవ్ ను రాష్ట్ర అధ్యక్షులు గొర్ల అయిలేష్ యాదవ్ నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సందీప్ యాదవ్ మాట్లాడుతూ జనగామ జిల్లా వ్యాప్తంగా యాదవ చైతన్య వేదికను బలోపేతం చేసి యాదవులు, బిసిల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. బిసిలను సంఘటిత పరిచి చట్టసభల్లో రిజర్వేషన్ల సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకంతో యాదవ చైతన్య వేదిక జనగామ జిల్లా అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు గొర్ల అయిలేష్ యాదవ్, సహకరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపి కడియం కావ్య, ప్రధాన కార్యదర్శి జక్కుల శ్రీనివాస్ యాదవ్, జిల్లా, నియోజకవర్గ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఫైనల్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

## - లబ్ధిదారుల ఆందోళనపై మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు జగదీశ్వర్

జహీరాబాద్ మే 19 (విజన్ఆంధ్ర) : జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఝరాసంగం, కోహీర్, జహీరాబాద్, న్యాల్కల్, మొగుడంపల్లి మండలాల్లో ఇళ్లు లేని పేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఫైనల్ బిల్లులు సకాలంలో విడుదల కావడం లేదని బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఝరాసంగం మండల్ మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు జగదీశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందుతున్నప్పటికీ, లబ్ధిదారులు తమకు నచ్చిన విధంగా ఇళ్ల నిర్మాణం చేపడుతూ అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుంచి రావాల్సిన బాకాయిలను వెంటనే విడుదల చేస్తే వారికి కొంత ఊరటనిచ్చినట్టవుతుందని పేర్కొన్నారు. గతంలో ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు వేగంగా విడుదలయ్యేవని, ప్రస్తుతం నెలలు గడిచినా ఫైనల్ బిల్లులు అందకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. నిర్మాణ పనులు పూర్తి చేసినప్పటికీ బిల్లుల జాప్యం కారణంగా అప్పుల భారంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు అదనంగా రూ.6 లక్షల సాయం అందిస్తామని ఇచ్చిన హామీని కూడా అమలు చేయాలని జగదీశ్వర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు.



# నాయీబ్రాహ్మణులు ఆత్మగౌరవ పోరాటాలకు, హక్కుల సాధనకు సిద్ధం కావాలి,

ఈరోజు తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం ములుగు జిల్లా విస్తృతస్థాయి సమా వేశం ములుగు జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనములో నిర్వహించగా అధ్యక్షత వహించి మాట్లాడుతున్న సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జంపాల రవీందర్ గారు ములుగు జిల్లాలో 9 మండలాలలో నూతన కమిటీలను నిర్మించుకోవడం జరిగినది, మండల కమిటీల వారు నాయి బ్రాహ్మణుల ఆత్మగౌరవం కోసం, హక్కుల సాధన కోసం సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు, రాష్ట్రంలో ఆదిపత్యాల కోసం అనేక సంఘాలు ఏర్పాటు చేసుకోవడం మూలాన ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐక్యత లోపించి కనీసం ఆత్మ గౌరవం కూడా కాపాడుకోలేని పరిస్థితి ఏర్పడ్డది అన్నారు, కనుక తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నాయి బ్రాహ్మణులు, వివిధ సంఘాల నాయకులు, ఆత్మ పరిశీలన చేసుకొని ఒకే సంఘం ముందుకు వెళ్ళడానికి కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు, ఐక్యంగా లేకపోవడం వలన పాలకులకు అవకాశం కల్పించిన వాళ్ళం అవుతున్నాం అన్నారు,అనేక సమస్యలు ఉన్నా, ఒక్క సమస్యపై కూడా పోరాటాలకు పిలిపివ్వని రాష్ట్ర సంఘాలకు ఆలోచన కల్పించే విధంగా ములుగు జిల్లాలో కార్యాచరణతో ముందుకు వెళు తున్నాము అన్నారు, గ్రామీణ ప్రాంతాలలో కనీస కట్టుబాట్లు,ధరలు, నిర్ణయించుకునే పరిస్థితిలో కూడా సంఘీలను సిద్ధం చేయలేకపోవడం దుర్మార్గమైన పరిస్థితి అన్నారు, అలాగే దేవాలయాలు,జాతరలలో క్షౌరవృత్తి ద్వారా కోట్లాది రూపాయలు ఆదాయం దేవాదాయ శాఖకు వస్తున్నా, అందులో పని చేస్తున్న వృత్తిదారులను మాత్రం చాలా నీచంగా చూస్తున్నారు,మన వృత్తిపైన మనకే హక్కు లేకుండా అధికారులు కొందరు ఇబ్బందులకు గురి చేస్తున్నా పోరాటాలకు సిద్ధం కాకపోతే ఇంకా ఎందుకు అన్నారు, ఇంకా అనేక సమస్యలపై పోరాటాలు చేయడానికి ములుగు జిల్లాలో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు, మన ఐక్యతను దెబ్బతీయడానికి వివిధ పద్ధతులలో, వివిధ రూపాలలో శత్రువులు ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంటారు, ఆ విషయాలను గమనించడానికి నాయి బ్రాహ్మణులు సిద్ధంగా ఉండాలని అన్నారు,,ఈ సమావేశంలో పాల్గొన్న వారు , మల్యాల రామచందర్,నడిగోటి మల్లయ్య, మద్దూరు రాములు, జంపాల ప్రభాకర్, చెన్న కుమార్,కురిమిళ్ల సంపత్, మద్దూరు రాజు,దడిగెల రాములు, దడిగెల మహేందర్,జంపాల , ముక్కెర రాజశేఖర్, మొగిలిచర్ల రమేష్, చెన్న సాంబయ్య,,బద్దెల సత్యనారాయణ, ఉద్యమారి సందీప్, దేవరకొండ మహేష్, దడిగెల రాజారామ్,శ్రీరాముల చంద్రశేఖర్, ముత్యాల విష్ణుదేవ్, జంపాల శ్రీనివాస్, ఎనగందుల కోటేష్, కొండయ్య, మురహరి రామక్రిష్ణ, తదితరులు

# డబుల్ బెడ్‌రూమ్ కాలనీల్లో మౌలిక వసతులపై ఎమ్మెల్యే ఆగ్రహం

## నీరు, విద్యుత్, రోడ్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులకు కేపీ వివేకానంద్ ఆదేశం



కుత్బుల్లాపూర్ (విజన్ ఆంధ్ర): డబుల్ బెడ్‌రూమ్ కాలనీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధికారులను ఆదేశించారు. పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన పలు శాఖల అధికారులతో కలిసి డబుల్ బెడ్‌రూమ్ కాలనీల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ మేరకు

నియోజకవర్గ పరిధిలోని నిజాంపేట్, బాచుపల్లి, కైసర్ నగర్, దుండిగల్, డి. పోచంపల్లి, బహదూర్‌పల్లి, దేవేందర్ నగర్ ప్రాంతాల డబుల్ బెడ్‌రూమ్ కాలనీలకు సంబంధించిన తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, రహదారులు, వీధిదీపాలు, ఇంటి నెంబర్ల కేటాయింపు తదితర సమస్యలను కాలనీల లబ్ధిదారులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ, పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే ఉన్నత లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి వేలాది కుటుంబాలకు అందించామని గుర్తు చేశారు. అయితే, ప్రస్తుతం ఆయా కాలనీల్లో మౌలిక వసతుల నిర్వహణలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తీవ్రమైన వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని రోజుకు రెండు సార్లు తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాలనీల్లో విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడటంతో పాటు, ప్రమాదాలు నివారించేందుకు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద తక్షణమే భద్రతా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి. ప్రతి వీధిలో తగినంత వీధిదీపాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అదేవిధంగా లబ్ధిదారులందరికీ ఇంటి నెంబర్ల కేటాయింపు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని చెప్పారు. కాలనీల్లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాలి, అంతర్గత రహదారుల అభివృద్ధి, రవాణా సౌకర్యాల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ప్రజల ఆధ్యాత్మిక, సామాజిక అవసరాల దృష్ట్యా దేవాలయాలు, మసీదులు, చర్చిలతో పాటు వైకుంఠ ధామాల (శ్మశాన వాటికల) నిర్మాణానికి తగిన స్థలాలను కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గాజుల రామారం ఉప కమిషనర్‌తో పాటు హౌసింగ్ బోర్డు, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖ, మున్సిపాలిటీ, ఇంజనీరింగ్ అధికారులు ఎమ్మెల్యే ఆదేశాలపై సానుకూలంగా స్పందించారు. కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తక్షణమే క్షేత్రస్థాయి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల ఉన్నతాధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కాలనీ ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# షాపూర్– కల్కోడ రోడ్డుపై నరకయాతన

**-కంకర వేసి వదిలేయడంతో వర్షానికి బురదమయం**

**-అదుపుతప్పి కిందపడుతున్న వాహనాలు..**

**భయాందోళనలో ప్రయాణికులు**

**-ప్రమాదం జరిగితే అధికారులే బాధ్యత వహించాలి : గ్రామస్తుల హెచ్చరిక**



మర్పల్లి , మే 19 (విజన్ ఆంధ్ర): మండలంలోని షాపూర్ నుండి కల్కోడ గ్రామం వరకు నూతన రహదారి నిర్మాణ పనులు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. పాత రోడ్డును పూర్తిగా తవ్వేసి కంకర పోసి అలాగే వదిలేయడంతో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి రహదారి పూర్తిగా చిత్రచిత్తడుగా మారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డంతా బురదగా మారడంతో ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి కిందపడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో రోడ్డుపై ప్రయాణించడం ప్రమాదకరంగా మారిందని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నామని వాహనదారులు చెబుతున్నారు. ఈ సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. రోడ్డు పనులను మధ్యలోనే నిలిపివేయడం వల్ల ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే అందుకు సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లే పూర్తి బాధ్యత వహించాలని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు.



# హుస్నాబాద్ శ్రీరేణుక ఎల్లమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 19 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతర ఉత్తర తెలంగాణలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన జాతర ఈ జాతర ప్రతి సంవత్సరం వైశాఖ పౌర్ణమి మే నెలలో వస్తుంది. మే 1వ తేదీన ప్రారంభమైన అమ్మవారి జాతర నెలరోజుల పాటు పెద్ద ఎత్తున సాగుతుంది. దింతో మంగళవారం రోజున భక్తులు పెద్దఎత్తున పోటెత్తారు. ఈ సందర్భంగా ఇక్కడ అమ్మవారి పూజిస్తే తమ కోరికలు నెరవేరుతాయని భక్తులు అపారమైన నమ్మకంతో పెద్ద ఎత్తున వస్తుంటారు. నెల రోజులు పాటు సాగే ఎల్లమ్మ జాతరలో తెలంగాణ ప్రాంతం నుండి సిద్దిపేట కరీంనగర్ వరంగల్ జనగామ మెదక్ హైదరాబాద్ ఇతర జిల్లాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున వస్తున్నారు. అమ్మవారికి పట్నాలు వేస్తూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తూ మొక్కులు తీర్చుకుంటున్నారు. జాతరలో ఆలయ ఈఓ కిషన్ రావు ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటి వసతి చల్లని పందిళ్లు ప్రత్యేక దర్శనం కొరకు క్యూలైన్లు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## కల్లూరు మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ రాజశేఖర్‌కు ఘన సన్మానం

కల్లూరు,మే 19(విజన్ ఆంధ్ర ) మున్సిపాలిటీ నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ రాజశేఖర్ ని మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవల అందజేత, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి తమవంతు సహకారం అందిస్తామని కౌన్సిలర్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకంగా సేవలు అందిస్తూ, కౌన్సిలర్ సభ్యులు మరియు ప్రజాప్రతినిధుల సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ , వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి , కౌన్సిలర్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# జహీరాబాద్‌లో 'పీఎం విశ్వకర్మ' కింద కుట్టు మిషన్ల పంపిణీ

## – 36వ వార్డు కౌన్సిలర్ అప్పం శ్రావణ్ కుమార్

జహీరాబాద్ మే 19 (విజన్‌ఆంధ్ర) : ?కుటుంబ వృత్తులు, సాంప్రదాయ కుల వృత్తులను బలోపేతం చేస్తూ, ఆయా వర్గాల జీవనోపాధికి, నైపుణ్య పరిరక్షణకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం 'పీఎం విశ్వకర్మ యోజన' పథకాన్ని దేశవ్యాప్తంగా విజయవంతంగా అమలు చేస్తోందని జహీరాబాద్ పురపాలక సంఘం 36వ వార్డు కౌన్సిలర్ అప్పం శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ పథకంలో భాగంగా జహీరాబాద్ పట్టణానికి చెందిన 30 మంది అర్హులైన లబ్ధిదారులకు త్వరలోనే కుట్టు మిషన్లను పంపిణీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అందుకు సంబంధించిన మిషన్లు మంగళవారం జహీరాబాద్ పోస్టాఫీస్ కు రాగా బీజేపీ నేతలతో కలిసి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సాంప్రదాయ వృత్తుల వారికి ఆర్థిక చేయూతనిచ్చేందుకు ఈ పథకం ఎంతో దోహదపడుతుందని అన్నారు. భవిష్యత్తులో జహీరాబాద్ పట్టణంలో మరికొంత మంది అర్హులకు లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్, కౌన్సిలర్ బొగ్గుల సంతోష్, రాష్ట్ర నాయకులు సుధీర్ బండారి, సురేష్ పూరి తదితరులు పాల్గొన్నారు.

# కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, మే 19 (విజన్ ఆంధ్ర ): దమ్మపేట మండల కేంద్రంలో గల టిటిడి కళ్యాణమండపం ఎదురుగా గల విశ్రాంత ఉపాధ్యాయుల భవన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి మంగళవారం అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ సర్పంచ్ పగడాల రమాదేవి తో కలిసి ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపి డైరీ, క్యాలెండర్ అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల విశ్రాంతి భవనము ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వినియోగిస్తూ పలువురికి ఉపయోగకరంగా ఉండటం సంతోషకరంగా ఉందని, ప్రహరీ ఉంటే భద్రత ఉంటుంది అనే ఉద్దేశ్యంతో నిర్మాణం చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సందర్భంగా 12వ వార్డు సభ్యురాలు సరిత నెమలిపేట ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణం కట్టాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్, ఆ, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దాసరోజు సరిత , విశ్రాంతి ఉద్యోగులు రావెల్లి అజయ్ కుమార్, దారా నాగేశ్వరరావు, సదాశివరావు, తునికిపాటి సత్యనారాయణ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట :మే 19, 2026: ( విజన్ ఆంధ్ర ):వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. లక్షెట్టిపేట మండలం గుల్లకోట లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, వెంకట్రావుపేట లోని గోదాము, లక్ష్మీపూర్ లలో గల రైస్ మిల్లులను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, తో ధాన్యం కొనుగోలు, నిల్వ, తరలింపు ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ… ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. రైస్ మిల్లుల నిర్వాహకులు కొనుగోలు కేంద్రాలనుండి వచ్చిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని, ఇందుకు అవసరమైన హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో త్వరగా సాధించే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. లారీల యజమానులు ధాన్యం తరలింపులో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని, తదుపరి ఆదేశాల ప్రకారం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేబీఆర్ పార్క్ వద్ద చెట్ల నరికివేత నిలిపివేయాలి



- ఎకో-సెన్సిటివ్ జోన్ నిబంధనల ఉల్లంఘనపై ఆగ్రహం
- లేకుంటే ప్రజా ఉద్యమం తప్పదని పర్యావరణ పరిరక్షణ సమితి హెచ్చరిక
- సుప్రీంకోర్టు స్టేను స్వాగతించిన లయన్ అన్నెం కోటిరెడ్డి

కుత్బుల్లాపూర్, మే 19 (విజన్ ఆంధ్ర); నగరానికి ఊపిరితిత్తుల్లాంటి కేబీఆర్ పార్క్ పరిసర ప్రాంతాల్లో చెట్ల నరికివేతను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని పర్యావరణ పరిరక్షణ సమితి ఛైర్మన్ లయన్ అన్నెం కోటిరెడ్డి డిమాండ్ చేశారు. పర్యావరణ పరిరక్షణ నిబంధనలను పక్కనబెట్టి మెట్రో ఫీడర్ లైన్ల నిర్మాణం పేరుతో చెట్ల తొలగింపునకు ప్రయత్నించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేబీఆర్ పార్క్ పరిసరాలను సంరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం 2020 అక్టోబర్‌లో 25 నుంచి 35 మీటర్ల పరిధిని 'ఎకో-సెన్సిటివ్ జోన్'గా ప్రకటించిందని గుర్తుచేశారు. అలాంటి ప్రాంతంలో భారీ స్థాయిలో చెట్లను తొలగించేందుకు ప్రయత్నించడం పర్యావరణ పరిరక్షణ చట్టాల ఉల్లంఘనకే నిదర్శనమన్నారు.

"కేబీఆర్ పార్క్ నగరానికి ప్రాణవాయువును అందించే కీలక హరితవనం వంటిదన్నారు. ఇక్కడ చెట్లను నరికివేస్తే కాలుష్యం మరింత పెరుగుతుందని తెలియజేశారు. ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలతో ఇబ్బందులు పడుతున్న హైదరాబాద్‌లో పరిస్థితి మరింత విషమిస్తుంది అన్నారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటే భవిష్యత్ తరాలు తీవ్ర మూల్యం చెల్లించాల్సి వస్తుంది," అని కోటిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. కేబీఆర్ పార్క్ పరిసరాల్లో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు సోమవారం తాత్కాలిక స్టే విధించడాన్ని పర్యావరణ పరిరక్షణ సమితి తరఫున స్వాగతిస్తున్నామని తెలిపారు. న్యాయస్థానం ఆదేశాలను గౌరవిస్తూ ప్రభుత్వం వెంటనే చెట్ల తొలగింపు పనులను పూర్తిగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి పేరుతో పచ్చదనాన్ని నాశనం చేయడం సమంజసం కాదని, కేబీఆర్ పార్క్ సంరక్షణ కోసం అవసరమైతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. హైదరాబాద్ భవిష్యత్తు కోసం పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ధాన్యం కొనుగోళ్లపై బిఆర్ఎస్ నాయకుల ఆరోపణలు అవాస్తవం

## మంత్రి పొన్నంపై ఆరోపణలు చేస్తే తీవ్రంగా స్పందిస్తాం కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 19 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్ల అంశంపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డులో మున్సిపల్, సింగిల్ విండో, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులతో కలిసి న విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు.కేవలం రాజకీయ లబ్ధి కోసం బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి చేస్తున్నారన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఫోటోలకు ఫోజులిస్తున్నాడు అంటూ బీఆర్ఎస్ నాయకులు మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఇప్పటివరకు 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం, 40 వేల టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేశామన్నారు. రైతులను దళారీ వ్యవస్థ నుంచి కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. నియోజకవర్గంలో విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ఏడు మండలాల్లో ప్రతివారం సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ రైతులకు ఎటువంటి ఆటంకం కలగకుండా కొనుగోళ్లు కొనసాగిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. మంచి పనులను చెడుగా చూపిస్తూ బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా పాలనలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, గ్రామీణ మరియు మున్సిపల్ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, హుస్నాబాద్‌లో శాతవాహన యూనివర్సిటీ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాల, 200 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. నిరుద్యోగుల కోసం ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నామని, హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. మంత్రి పొన్నం గురించి అనవసరంగా మాట్లాడితే తీవ్రంగా స్పందిస్తామని బీఆర్ఎస్ నాయకులకు హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ ధనలక్ష్మి,సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు,సింగిల్ విండో, మున్సిపల్, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ...

బోధన్,మే 19 (విజన్ ఆంధ్ర) : లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మంగళవారం బోధన్ పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ప్రజలకు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 13వ వార్డు కౌన్సిలర్ లంక రవి మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అవసరం లేకుండా బయట తిరగవద్దని సూచించారు. అత్యవసర పనులు ఉన్నప్పుడే బయటకు రావాలని, బయటకు వచ్చినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎండలో తిరగకుండా ఉండాలని, చెట్టు నీడలో లేదా ఇంట్లోనే ఉండాలని సూచించారు. ప్రజలు ఎక్కువగా నీరు, మజ్జిగ, పండ్ల రసాలు తీసుకోవాలని తెలిపారు.

## బిజెపి ప్రభుత్వ పాలనలో పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

### -బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లికార్జున రెడ్డి




హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 19 : కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానలతో పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకుడు అయిలేని మల్లికార్జున్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా కేంద్రం ప్రభుత్వం ఐదు రోజుల్లోనే రెండు సార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి ప్రజలపై ఆర్థిక భారం మోపిందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం వలన నిత్యవసర సరుకుల ధరలపై ఆదిక భారం పడుతుందని,ఇప్పటికే నిత్య అవసర సరుకుల ధరలు భగ్గు మంటున్నాయన్నారు. మాది ప్రజల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోని బిజెపి ప్రభుత్వం ప్రచారాలు చెప్పడంతో బిజెపిని నమ్మి ప్రజలు మూడు సార్లు కేంద్రంలో అధికారంలోకి తీసుక వస్తే ప్రజలను నట్టేట ముంచుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కనీసం ఇప్పటికై ఆలోచన చేసి పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని కోరారు. లేకుంటే కేంద్ర ప్రభుత్వంపై ప్రజల తిరుగు బాటు తప్పదని హెచ్చరించారు.

# బండి భగీరథ సాయి పై ప్యాక్సో కేసు పై పలు అనుమానలు – రాష్ట్ర నాయకులు

బాల్కొండ విజన్ ఆంధ్ర ఆర్. సి.మే 19 : కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు భగీరథ సాయి పై ప్యాక్సో కేసు పై పలు అనుమానలు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నేషనల్ యూత్ ప్రాజెక్ట్,యునైటెడ్ నేషన్స్ అఫ్ యూత్ ఆర్గనైజెషన్, దక్షణ ఆసియ మైత్రి సదస్సు సెక్రటరీ బి. ఆర్. నర్సింగ్ రావు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో అభిప్రాయాన్ని తెలిపారు. ప్యాక్సో కేసులో బాధిత అమ్మాయి భగీరథ సాయి మద్యం తాగించాడు అని ఆరోపించారు,మద్యం తాగడం ఇష్టం లేకుంటే ప్రతిగటించి పారిపోయి ఉండచ్చు కదా ? ఆ అమ్మాయి పూర్వ చరిత్ర అరా తీసారా ? ఇష్టం లేకుండా భగీరథ సాయి తో ఎందుకు వెళ్ళింది, బాధిత అమ్మాయి భగీరథ సాయి ఫోన్ చేసి గెస్ట్ హౌస్ లేదా వాహనం లోకి రావాలని కోరితే ఆ అమ్మాయి ఇష్టం లేకుండా ఎందుకు వెళ్లిందనే అనేక అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని ఈ విషయంలో సి. బి. ఐ ద్వారా పూర్తి విచారణ చేస్తూ “నాల్కొ” లాంటి ప్రశ్నల్తో విచారణ చేస్తే నిజ నిజాలు బయటికి వస్తాయని నర్సింగ్ రావు అభిప్రాయం వ్యక్తం చేస్తూ వెంటనే భగీరథ సాయి పై పెట్టిన ప్యాక్సో కేసు పై సి. బి. ఐ చెదిశీచాలని నర్సింగ్ రావు డిమాండ్ చేసారు.

**వ్యవహారం అంతా డబ్బుల కోసమా ? లేక రాజకీయంగ అప్రతిష్ట చేయడానికేనా**

కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయంగా ఎదుగుదల చుడ లేక బండి సంజయ్,భగీరథ సాయి దిష్టిబొమ్మ లను దహనం చేసి రాజకీయంగా అప్రతిష్ట పాలు చేస్తున్నారనే అనే అనుమానం ఉందని



నర్సింగ్ రావు అభిప్రాయం పడ్డారు. పైగా కొందరు తెలంగాణ ప్రభుత్వం తో పాటు పోలీస్ శాఖ వారిని విమర్శస్తూ నే రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపించడం ఏమిటని ఆందోళన చేస్తున్న రాజకీయ పార్టీలకు ప్రశ్నించారు,తప్పు చేసిన వారిని చట్టానికి లోబడి పోలీస్ శాఖ నిజయితీగా పనీ చేస్తుందని పైగా వ్యక్తి గత కుటుంబ కలహాలతో హత్యలు, దొంగ తనాలు,పలు ఘటనలు జరుగుతే దీనికి రాష్ట్ర ప్రభుత్వం పై విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇది ఇలా ఉండగా తెలంగాణలో బి.జె. పి పుంజు కుంటుందని తెలుసు కొన్న రాజకీయ శక్తులు ఎలాగైనా బి. జె. పి ముఖ్య నాయకుల్ని అప్రతిష్ట పాలు చెయ్యాలనే సకల్పంతో కొన్ని రాజకీయ పార్టీలు కలిసి భగీరథ సాయి ని అడ్డం పెట్టుకొని ప్యాక్సో కేసు పెట్టించారా ? అనే అను మానాలు ప్రజల్లో ఉన్నాయని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సి. బి. ఐ ప్యాక్సో కేసు చెదిశీచాలని నర్సింగ్ రావు డిమాండ్ చేసారు.

# అత్తెల్లి ప్రవీణ్ జ్యోతి దంపతుల మృతి బాధాకరం - చాగండ్ల నరేంద్రనాథ్

**- మృతుల కుటుంబానికి 5 లక్షలు అందజేసిన చాగండ్ల**

**- శోకసముద్రంగా మారిన శేరిపల్లి గ్రామం**

గజ్వేల్, 19 మే 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన ఆర్యవైశ్య నాయకుడు అత్తెల్లి ప్రవీణ్ – జ్యోతి దంపతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చాగండ్ల నరేంద్రనాథ్ గారు మృతుల కుటుంబ సభ్యులను స్వయంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేసి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా చాగండ్ల నరేంద్రనాథ్ మాట్లాడుతూ.. అత్తెల్లి ప్రవీణ్ దంపతుల మరణం తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. “ప్రవీణ్ చాలా మంచి మనిషి, అందరి మన్ననలు పొందిన వ్యక్తి. నాకు అత్యంత ఆత్మీయుడు. చిన్న వయసులోనే వారు ఇలా తిరిగిరాని లోకాలకు వెళ్లడం అత్యంత బాధాకరం” అని పేర్కొన్నారు. వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ఈ బాధను తట్టుకునే శక్తిని ఇవ్వాలని భగవంతుని ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో చాగండ్ల నరేంద్రనాథ్ గారితో పాటు గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, నాయకులు దుర్గాప్రసాద్, తుమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సారపాక పంచాయతీలో పలు సిసి రోడ్లు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే

**- సుమారు 85 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

**- సారపాక సర్పంచ్ గూగులోత్ శివరాం కిషోర్ నాయక్ ఆధ్వర్యంలో సీసీ రోడ్లు ప్రారంభోత్సవాలు**

బూర్గంపాడు మండల ప్రతినిధి మే 19 (విజన్ ఆంధ్ర ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో రాజీవ్ నగర్ భాస్కర్ నగర్ గ్రామాలలో సుమారు 85 లక్షల వేగంతో సిసి రోడ్లు మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు సమక్షంలో ప్రారంభించిన పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ప్రతి గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీ లు మౌలిక వసతులు కల్పించే విధంగా కృషి చేస్తున్నానని, ప్రతి గ్రామంలో ఎటువంటి లోటుపాటలు లేకుండా ప్రతి సమస్యని మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నియోజకవర్గానికి కావలసిన నిధులు మంజూరు చేయించుకుంటూ ప్రజల అవసరాల నిమిత్తం ప్రతి సమస్యను తీరుస్తానని.

నాయకులు ప్రతి గ్రామాలలో సందర్శించి ప్రతి వీధిలో ఎటువంటి



సమస్యలు ఉన్నాయో తెలుసుకుని ప్రజల్లో మమేకమై ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా ముందుకు సాగాలని ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.

అదేవిధంగా ప్రతి మండల అధికారులు ప్రజలకు కావలసిన వసతుల గురించి పని ఎస్టిమేషన్లు వేసి నాకు రిపోర్టు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సారపాక మేజర్ గ్రామ పంచాయి సర్పంచ్ గుగులోత్ శివరాం కిషోర్ నాయక్, పాలక మండలి తో కలిసి సారపాక లో ఉన్న ప్రతి వీధి లో సమస్యలన్నీ తీర్చే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల అధికారులు ఎమ్మార్వో కె ఆర్ కె ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, సారపాక కరెంటు ఏ ఈ ఉపేందర్, మండల అధికారులు, పాలక మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు భజన ప్రసాద్, ఇంగువ రమేష్, బూర్గంపాడు సర్పంచ్ మంద నాగరాజు, కైపు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్ కుమార్, పూలపల్లి సుధాకర్ రెడ్డి, తిరుపతి చంటి, చల్లా వెంకటనారాయణ, జిల్లా మైనారిటీ అధ్యక్షులు మహిముద్ ఖాన్, ఐ ఎన్ టి యు సి నాయకులు, యారం పిచ్చిరెడ్డి, టిడిపి నాయకులు బాలి శ్రీహరి, వారాల వేణు, రహీం, ముసలమడుగు సర్పంచ్, సిపిఐ పార్టీ నాయకులు పేరాల ముజఫర్ శేఖర్ రెడ్డి శ్రీనివాసరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, లాలయ్య, అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు...

# వలస గిరిజనేతరులు ఏజెన్సీ నుండి వెళ్ళిపోవాలి...

**- ఆదివాసీల జోలికి వస్తే ఊరుకునేది లేదు...**

**- ఆదివాసీ పైన దాడి చేసిన వలస గిరిజనేతరుడి పైన క్రిమినల్ కేసులు పెట్టాలి..**

వెంకటాపురం (నూగూరు) మే19 విజన్ (ఆంధ్ర) తలండి రాంబాబు పైన జరిగిన దాడి యావత్తు ఆదివాసీ జాతి పైన జరిగిన దాడి గా ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి పేర్కొన్నారు.. వెంకటాపురం గ్రామానికి చెందిన తలండి రాంబాబు అనే ఆదివాసీ ఇంట్లోకి పట్టపగలే వెళ్లి వలస గిరిజనేతరుడి అనుచరులు రాంబాబు పైన తన కూతుర్ల పైన ఆదివారం దాడి చేసినట్లు బాధితులు చెప్పినట్టు నర్సింహా మూర్తి తెలిపారు. ఆదివారం సెలవు రోజు అని భావించి పక్క పథకం ప్రకారం ఆదివాసీల పైన దౌర్జన్యం చేసి దాడి చేయడం హ్య?యమైన చర్య అన్నారు. ఆదివాసీ కుటుంబం పైన జరిగిన దాడిని ఖండిస్తూ ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో మంగళవారం మూడు వందల మంది తో ప్రధాన రహదారి పై ర్యాలీ నిర్వహించి రహదారి పై బైఠయించి . భారీ రాస్తారోకో నిర్వహించారు. రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిపోయాయి.సీఐ ముత్యం రమేష్,ఎస్సై కొప్పుల తిరుపతిరావు అక్కడికి చేరుకొని నిరసన కారులకు సర్ది చెప్పే ప్రయత్నం చేసిన వినకపోవడం తో ఎమ్మార్వో వేణుగోపాల్,



ఎంపీడీఓ జుమ్మి లాల్ వచ్చి సమస్య తెలుసుకొన్నారు. వలస గిరిజనేతరుడు కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని రెవిన్యూ డిపార్ట్మెంట్ స్వాధీనం చేసుకోవాలని , ఎల్ టి ఆర్ కేసు నమోదు చేయాలని ఎమ్మార్వో ని కోరినారు. గ్రామపంచాయతీ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న బట్టల షాప్ ని తక్షణమే సీజ్ చేయాలని, అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే మీరు ఏమి చేస్తున్నారని ఎంపీడీఓ జుమ్మి లాల్ ని నిలదీశారు. తలండి రాంబాబు పైన దాడి చేసిన వలస గిరిజనేతరుడి పైన ఎస్సి ఎస్టీ అట్రాసిటీ తో పాటు క్రిమినల్ కేసులు బనాయించాలని పోలీస్ వారిని కోరినారు. గిరిజనుడు అయిన తలండి రాంబాబు ఎటువంటి హాని కలిగించిన మరిన్ని కేసులు పెడతామని, ఇప్పటికే దాడికి పాల్పడ్డ వారి పైన కేసులు పెట్టినట్టు పోలీస్ వారు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వలస గిరిజనేతరుడు అయిన రాజమౌళి ఎటువంటి అనుమతులు లేని అక్రమ వ్యాపారాలను తక్షణమే సీజ్ చేయాలని పెద్ద ఎత్తున ఆదివాసీలు నినాదాలు చేశారు. మైదాన ప్రాంతం నుండి వలస వచ్చిన గిరిజనేతరులు ఈ ప్రాంతంలో అక్రమ వ్యాపారాలు చేసి ఆదివాసీలను దోచుకుంటున్నారని వారు అన్నారు. అక్రమ చొరబాటు దారుల ఆగడాలు రోజు రోజుకు మితి మీరుతున్నాయని అన్నారు. అధికార పార్టీ అండతో మదమెక్కి ఆదివాసీ కుటుంబం పైన దాడికి తెగపడ్డారని మండిపడ్డారు. 1970 తర్వాత ఏజెన్సీ కి వలస వచ్చిన గిరిజనేతరులను గుర్తించి తమ ప్రాంతాలకు ప్రభుత్వం పంపించాలని ప్రభుత్వాన్ని కోరినారు. వలస ఆదివాసీల వల్ల ఐదో షెడ్యూల్ ప్రమాదం లో పడినట్టు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జి ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రభుత్వాన్ని కోరినారు. వలస గిరిజనేతరులు స్థానిక ఆదివాసీల పైన పెత్తనం చెలాయిస్తున్నారని మండిపడ్డారు. వలస వాదులు ఏజెన్సీ వదిలి వెళ్లిపోవాలని అన్నారు. రాజకీయ పార్టీల అండతో వలసవాదులు రెచ్చిపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ ఎన్ జిల్లా నాయకులు కుంజ మహేష్, జి ఎస్పీ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్, వాజేడు మండల అధ్యక్షులు మొడెం నాగరాజు, వాసం నారాయణ, ఇర్ప బాబు, శివ, మండల నాయకులు ఉపసర్పంచ్ కంతి శంకర్, పాయం కిరణ్, మహిళా నాయకులు ముర్రం రామలక్ష్మి, పద్మ, రెండు మండలాల ఆదివాసీలు పాల్గొన్నారు..

# భగత్‌సింగ్ నగర్‌లో కలుషిత తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి!

**- అధికారులతో కలిసి సమస్యాత్మక ప్రాంతాల్లో పర్యటించిన మహ్మద్ రఫీ**

**- మ్యాన్‌హోల్స్ లోపల ప్లాస్టరింగ్ చేయాలని అధికారులకు విజ్ఞప్తి**

కుత్బుల్లాపూర్, మే 19 (విజన్ ఆంధ్ర); భగత్‌సింగ్ నగర్‌లో తాగునీటిలో మురుగునీరు కలుస్తున్న తీవ్ర సమస్యను వెంటనే పరిష్కరించాలని సంక్షేమ సంగమ్ నాయకుడు మహ్మద్ రఫీ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి జలమండలి కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో చింతల్ డివిజన్ సమస్యలను ప్రధాన అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో, మంగళవారం జలమండలి అధికారులు సమస్యను పరిష్కరించేందుకు భగత్ సింగ్ నగర్ ప్రాంతానికి చేరుకున్నారు. ఈ క్రమంలో ఎలమండలి అధికారులతో కలిసి మహమ్మద్ రఫీ సమస్యాత్మక ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బొడ్రాయి వీధి నుంచి పోచమ్మ గుడి వీధి వరకు వారం రోజులుగా పలుచోట్ల తాగునీటిలో మురుగునీరు కలుస్తోందని స్థానికులు అధికారుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కలుషిత నీటి వల్ల అంటువ్యాధులు ప్రబలి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని అధికారులకు వివరించారు. శాశ్వత పరిష్కారం కోసం సంక్షేమ సంగమ్ నాయకుడు మహ్మద్ రఫీ



అధికారులకు పలు కీలక సూచనలు చేశారు: ప్రధాన పైపులైన్ వెలుపల ప్రవాహ మార్గం నుంచి పైపులను పూర్తిగా శుభ్రపరచాలి తెలిపారు. డ్రైనేజీ మ్యాన్ హోల్ లలో సిమెంట్ తో ప్లాస్టరింగ్ చేయడంతో పాటు. కలుషిత నీటి సరఫరా ఎక్కడ నుండి జరుగుతుందో లీకేజీలు తెలుసుకోవాలన్నారు. అధికారులు తక్షణమే స్పందించి, యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంగమ్ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు సంబయ్య, అశోక్, సామ్రాట్, ఉప్పలయ్య, రాములు, సాయి కిరణ్ గౌడ్, చందు, వెంకట్ రెడ్డి, రాము ముదిరాజ్, శ్రీధర్, సుభాష్, బీసు వెంకటేష్, భూపాల్ పంతులు, సురేష్, మల్లేష్, ఆంజనేయులు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్‌కు ముందే రైతులు అలర్ట్ నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం....!

**- ఏడీఏ విజయ్ చంద్ర**

చింతకాని, మే 19 – విజన్ ఆంధ్ర:.. మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస ఆధ్వర్యంలో నాగులవంచ క్లస్టర్‌లో మంగళవారం నాడు రైతు అవగాహన సదస్సు జరిగింది. ఈ క్లస్టర్ మీటింగ్‌కు ముఖ్యఅతిథిగా మధిర వ్యవసాయ శాఖ సంచాలకులు స్వర్ణ విజయ్ చంద్ర ప్రత్యేక అధికారిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దగ్గర పడుతోందని, రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని, నాణ్యమైన విత్తనాలనే ఎంచుకోవాలని సూటిగా చెప్పారు. "వ్యవసాయ శాఖ లైసెన్స్ ఉన్న డీలర్ల దగ్గరే విత్తనాలు కొనండి, డీలర్, రైతు సంతకాలు ఉన్న పక్కా బిల్లు తప్పనిసరిగా తీసుకోండి. ఆ బిల్లును పంట చేతికొచ్చే వరకు దాచుకోండి, నష్టం జరిగితే పరిహారానికి అదే ఆధారం" అని ఏడీఏ విజయ్ చంద్ర స్పష్టం చేశారు. స్థానిక నేలలకు సరిపోయే, మంచి దిగుబడినిచ్చే, మార్కెట్లో పేరున్న కంపెనీల విత్తనాలకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. లైసెన్స్ లేకుండా ఊళ్లల్లో తిరుగుతూ బిల్లులు ఇవ్వకుండా విత్తనాలు అమ్మేవారి వివరాలు వెంటనే తమకు ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా గడ్డి మందు తట్టుకుంటుందంటూ బీ.టీ. విత్తనాలు అమ్మేవారిని చూస్తే ఊరుకోవద్దని, అవి ప్రభుత్వ అనుమతి లేని నిషేధిత విత్తనాలని, వాటిని అమ్మినోడు, కొన్న రైతు ఇద్దరూ చట్టప్రకారం జైలుకెళ్లాల్సిందేనని ఆయన ఘాటుగా హెచ్చరించారు. అడ్వాన్స్ డబ్బులు తీసుకుని విత్తనాలు ఇస్తామనే మోసగాళ్లను నమ్మొద్దని, అలాంటి వారి సమాచారం వెంటనే వ్యవసాయ శాఖకు ఇవ్వాలని రైతులకు పిలుపునిచ్చారు. రైతుకు అండగా వ్యవసాయ శాఖ ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగులవంచ క్లస్టర్ ఏఈవో కళ్యాణి తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు....



# ఆరుట్లలో సుందరయ్య 41వ వర్ధంతి

ఇబ్రహీంపట్నం, మే 19 (విజన్ ఆంధ్ర ) : దక్షిణ భారత కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఆయన యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మార బుగ్గరాములు, గోపాల్ మాట్లాడుతూ... సుందరయ్య లాంటి నిస్వార్థ నాయకులు నేటి రాజకీయాలలో లేరని, అలాంటి నాయకులు కావాలని, నిజాయితీ రాజకీయాలు రావాలని, కార్పొరేట్, వ్యాపార రాజకీయాలు పోవాలని, కుటుంబం కంటే కూడా ప్రజలు వారి సమస్యలపై పోరాటం చేసిన నాయకుడని అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు యూసుఫ్ అలీ, శాఖ కార్యదర్శి బోయపల్లి అంజయ్య ఎర్పుల వీరేష్, అనుపాటి గణేష్, సాతిరి నర్సింగ్ రావు, కొండిగారి శంకరయ్య, మల్లేష్, వెంకటేష్, సత్తయ్య, నర్సింహా, బుగ్గరాములు, పాపయ్య, పాండు, ప్రసాద్, ప్రకాష్, వినోద్, భాస్కర్, శంకరయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనగణనతోనే దేశ ప్రగతి సాధ్యం

- తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ప్రచారం
- గజ్వేల్, ముట్రాజ్ పల్లి, ఆర్ అండ్ ఆర్ కాలనీలలో ఘనంగా కళా ప్రదర్శనలు
- ఎన్యూమరేటర్లకు ఖచ్చితమైన వివరాలు అందించి సహకరించాలి
- సిద్దిపేట జిల్లా కలెక్టర్ కే.హైమావతి ఆదేశాల మేరకు అవగాహన సదస్సు



గజ్వేల్, 19 మే 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన గణన అధికారి కే. హైమావతి ఆదేశాల మేరకు, సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముట్రాజ్ పల్లి మరియు ఆర్ అండ్ ఆర్ కాలనీలలో 'భారత జనగణన 2027' ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రత్యేక ప్రచార రథంతో తరలివచ్చి, ప్రజల్లో చైతన్యం నింపేలా ఆటపాటలు, కళా ప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జనాభా గణనలో పాల్గొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సామాజిక సంక్షేమం, ప్రాంతీయ అవసరాల గుర్తింపు, దేశ భవిష్యత్తు ప్రణాళికలు, మరియు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల రూపకల్పన వంటివి కేవలం ఖచ్చితమైన జనాభా వివరాలతోనే సాధ్యమవుతాయని వారు స్పష్టం చేశారు. జనగణన వివరాల సేకరణ కోసం మీ ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లకు కుటుంబ సభ్యుల వివరాలు, నివాస పరిస్థితులకు సంబంధించిన సమాచారాన్ని ఎలాంటి తడబాటు లేకుండా, ఖచ్చితంగా అందించి సహకరించాలని కళాకారులు తమ ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ ప్రచార కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మున్సిపాలిటీ సిబ్బంది, వార్డు కౌన్సిలర్లు, మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కళా ప్రదర్శనలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి (టిఎస్ఎస్) టీం లీడర్ పిల్లిట్ల శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో కళాకారులు సనువాల కనకయ్య, గెంటే హరిప్రసాద్, తండ బిక్షపతి, పిన్నింటి రత్నం, పన్నీరు శ్రీనివాస్, ఎల్ల సిద్దులు, రాచపల్లి శైలజ పాల్గొన్నారు.

# రైతు కష్టం.. పశువుల గ్రాసం!

- కళ్లాల్లోనే కన్నీరు.. కొనుగోలు కేంద్రాల్లో అస్తవ్యస్తం!

మల్హార్, మే 19 :విజన్ ఆంధ్ర : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పాలకుల నిర్లక్ష్యం, అధికారుల తూతూమంత్రం పర్యవేక్షణ కారణంగా అన్నదాతల కష్టం పశువుల పాలవుతోంది. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చి రోజులు గడుస్తున్నా కాంటాలు పెట్టకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మరోవైపు హమాలీల రాక మందగించడంతో కల్లాల్లోనే ధాన్యం రాశులు పేరుకుపోతున్నాయి. మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో కొనుగోలు కేంద్రాల్లో స్థలం సరిపోకపోవడంతో పలువురు రైతులు విధిలేక తాడిచెర్ల సొసైటీ కార్యాలయ సమీపంలో ధాన్యాన్ని కుప్పలుగా పోశారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆ ధాన్యాన్ని పశువులు తినేయడం, తొక్కేయడంతో పంట మొత్తం పశువుల పాలైన సంఘటన చోటుచేసుకుంది.ఓ వైపు అకాల వర్షాల భయం, మరోవైపు పశువుల కాపలాతో రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. కంటికి రెప్పలా కాపాడుకున్న పంట కళ్లముందే నాశనమవుతుంటే రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు కేవలం నామమాత్రపు తనిఖీలతో సరిపెడుతున్నారని, క్షేత్రస్థాయిలో సమస్యలను పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, హమాలీల సంఖ్యను పెంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది.

# కాంగ్రెస్ 54వ డివిజన్ నూతన అధ్యక్షులుగా చెనమోని రమేష్

ఇబ్రహీంపట్నం, మే 19 (విజన్ ఆంధ్ర ) : ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని కొంగరకలాన్ 54వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చెనమోని రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్ మంగళవారం అధికారిక నియామక ఉత్తర్వులు జారీ చేశారు. చెనమోని రమేష్ నియామకంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేసే నిబద్ధత, ప్రజల్లో మంచి గుర్తింపు ఉండటంతోనే పార్టీ అధిష్ఠానం ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెనమోని రమేష్ మాట్లాడుతూ... పార్టీ బలోపేతం, ప్రజాసేవ కాంగ్రెస్ సిద్ధాంతాల పరిరక్షణకు పాటుపడతానన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తానన్నారు. తనపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సహకరించిన ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నాపై పెట్టిన నమ్మకాన్ని విశ్వాసాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో నిస్వార్థంగా సేవలందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసేందుకు కృషి చేస్తానని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువతను కాంగ్రెస్ వైపు ఆకర్షించేలా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. కొంగరకలాన్ ప్రాంతంలో పార్టీని మరింత బలోపేతం చేసి కార్యకర్తలకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీకి మరింత చేకూర్చే దిశగా అడుగులు వేస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధికి, అంకితభావంతో పనిచేసే ప్రతి నాయకుడికి, కార్యకర్తలకు తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ నియామకం కాంగ్రెస్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని తీసుకువస్తుందని స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం చెనమోని రమేష్ తొర్రూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మాయి దేవాలయ కమిటీ చైర్మన్ వట్నాల రాములు గౌడ్, కాంగ్రెస్ నాయకులు చెనమోని సురేష్, పల్లాటి యాదగిరి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సారపాక పంచాయతీలో పలు సిసి రోడ్లు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే

**సుమారు 85 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

**సారపాక సర్పంచ్ గూగులోత్ శివరాం కిషోర్ నాయక్ ఆధ్వర్యంలో సీసీ రోడ్లు ప్రారంభోత్సవాలు**



బూర్గంపాడు మండల ప్రతినిధి మే 19 (విజన్ ఆంధ్ర ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో రాజీవ్ నగర్ భాస్కర్ నగర్ గ్రామాలలో సుమారు 85 లక్షల వేగంతో సిసి రోడ్లు మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు సమక్షంలో ప్రారంభించిన పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ప్రతి గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీ లు మౌలిక వసతులు కల్పించే విధంగా కృషి చేస్తున్నానని, ప్రతి గ్రామంలో ఎటువంటి లోటుపాటలు లేకుండా ప్రతి సమస్యని మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నియోజకవర్గానికి కావలసిన నిధులు మంజూరు చేయించుకుంటూ ప్రజల అవసరాల నిమిత్తం ప్రతి సమస్యను తీరుస్తానని.

నాయకులు ప్రతి గ్రామాలలో సందర్శించి ప్రతి వీధిలో ఎటువంటి సమస్యలు ఉన్నాయో తెలుసుకుని ప్రజల్లో మమేకమై ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా ముందుకు సాగాలని ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.

అదేవిధంగా ప్రతి మండల అధికారులు ప్రజలకు కావలసిన వసతుల గురించి పని ఎస్టిమేషన్లు వేసి నాకు రిపోర్టు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

సారపాక మేజర్ గ్రామ పంచాయి సర్పంచ్ గుగులోత్ శివరాం కిషోర్ నాయక్, పాలక మండలి తో కలిసి సారపాక లో ఉన్న ప్రతి వీధి లో సమస్యలన్నీ తీర్చే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల అధికారులు ఎమ్మార్వో కె ఆర్ కె ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, సారపాక కరెంటు ఏ ఈ ఉపేందర్, మండల అధికారులు, పాలక మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు భజన ప్రసాద్, ఇంగువ రమేష్, బూర్గంపాడు సర్పంచ్ మంద నాగరాజు, కైపు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్ కుమార్, పూలపల్లి సుధాకర్ రెడ్డి, తిరుపతి చంటి, చల్లా వెంకటనారాయణ, జిల్లా మైనారిటీ అధ్యక్షులు మహిముద్ ఖాన్, ఐ ఎన్ టి యు సి నాయకులు, యారం పిచ్చిరెడ్డి, టిడిపి నాయకులు బాలి శ్రీహరి, వారాల వేణు, రహీం, ముసలమడుగు సర్పంచ్, సిపిఐ పార్టీ నాయకులు పేరాల ముజఫర్ శేఖర్ రెడ్డి శ్రీనివాసరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, లాలయ్య, అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు...

# విద్యార్థులు చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలి ముందు తరాలకు ఆదర్శనంగా ఉండాలి

**సర్వ్ నీడీ వ్యవస్థాపకుడు డాక్టర్ గౌతమ్ కుమార్**

**విద్యార్థులు విద్యా నైపుణ్యాలతో పాటు క్రీడలలో రాణించాలి**

**అప్స సీనియర్ కోఆర్డినేటర్ బొట్టు రమేష్**





హైదరాబాద్ మే 19 (విజన్ ఆంధ్ర )అప్స స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో లా సర్వ్ నీడీ సంస్థ సహకారంతో హైదరాబాద్ దోమల గూడ, బండ నగర్ కమ్యూనిటీ హాల్ లా మంగళవారం రోజున అప్స స్వచ్చంద సంస్థ వేసవి శిక్షణ శిభీరాలు జరుపుతున్న సందర్భంగా సర్వ్ నీడి, స్వచ్చంద సంస్థ తమవంతు సహాయం గా బస్తి పిల్లలకు ఉచితంగా భోజనాలు అందించడం జరిగినది.సర్వ్ నీడీ వ్యవస్థాపకులు గౌతమ్ కుమార్, కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థి దశనుండి సేవా భావాన్ని అలమార్చుకోవాలి అప్స స్వచ్ఛంద సంస్థ పిల్లలు చెడువ్యాసనాలకు దూరంగా, ఉండడానికి పిల్లలలో నైపుణ్యత నూ వెలికి తీయడానికి వివిధ అంశాలపై అవగాహనా చేయడం అభినంద నీయము అన్నారు, మా సంస్థ వృద్దుల వసతి అనాథ పిల్లకు ఉచిత విద్య సహాయం చేయడమే కాకుండా ప్రతి రోజు 2000 వేల మంది నిరాశ్రాయులకు ఉచితంగా భోజనం వసతి కలిపిస్తున్నాము అన్నారు,స్థానిక బీజేపీ సినియర్ నాయకుడు, కుమార్ గౌడ్, మాట్లాడుతూ అప్సస్వచ్చంద సంస్థ సర్వ్ నీడీ సంస్థ లాంటి సంస్థలు వేసవి శిక్షణ శిభిరం కార్యక్రమం భాగంగా ఇలాంటి స్వచ్చంద కార్యక్రమాలు మా ఏరియాలో చేయడం సంతోషం అన్నారు, అప్స స్వచ్ఛంద సంస్థ సీనియర్ కో ఆర్డినేటర్ బొట్టు రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యనైపుణ్యత తో పాటు క్రీడాలలో రానించాలనిచెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని సమయం వృధా చేయకుండా ప్రణాళిక ద్వారా ముందుకు వెళ్ళాలి అన్నారు, యోగ చేయడం ఒక అలవాటుగా మార్చుకోవాలని అన్నారు. అప్స స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్, ఊర్ల శ్రావణి, మాట్లాడుతూ పిల్లలకు మా సంస్థ ద్వారా ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం చెడు వ్యసనాలకు దూరంగా అవగాహన కల్పించడం మాకు ఎంతో గర్వంగా ఉంది అన్నారు. అప్స స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ ముస్తయాలా లావణ్య మాట్లాడుతూ పిల్లలు మత్తు పానీయాలకు బానిస కాకుండా దూరంగా ఉండాలని వీలైనంతవరకు చరవాణిని దూరం పెడుతూ విద్య పట్ల దృష్టి సారించాలని నేటి విద్యార్థులే రేపటి బావి భారత పౌరులు అని విద్యార్థి జీవితం బంగారు జీవితమని తరగతి గది నుండే మంచి అలవాట్లు ఏర్పరచుకోవాలని, మా అప్స స్వచ్ఛంద సంస్థ ద్వారా వెనుకబడిన బస్తీలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని ఇంత మంచి చక్కటి అవకాశాన్ని కల్పించిన మా, అప్స సచ్చంద్ర సంస్థకు మాకు సహకరించిన సర్వ్ నీడి సంస్థకు ఈ కార్యక్రమానికి సహకరించిన అధికారులకు,ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్వనీడి సంస్థ ప్రతినిధులు జులిన, సిరాజ్, సత్యనారాయణ, మణికంఠ, అంకితం ఫౌండేషన్ ప్రతినిధులు తిరుపతి, బసవరాజ్ మరియు బస్తీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా స్థాయి సభను ఏర్పాటు చేయాలి

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 19 ( విజన్ ఆంధ్ర ) : ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో బాగంగా జిల్లా పరిదిలో జిల్లా స్తాయిా సభను ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మంగళవారము వీడియో కాన్ఫరెన్సు హాలు లో వివిధ శాఖ ల జిల్లా అధికారుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిదిలో ఉన్న జిల్లాలో ఉండే వివిధ శాఖ ల అధికారులు జిల్లా స్థాయిా డేటా ఇవ్వాలని,వివిధ శాఖ లలో ప్రభుత్వము చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలపై చేసిన పురోగతి పై వివరించాలని సూచించారు.ఇప్పటివరకు గ్రామ, మండల, నియోజకవర్గం పరిదిలో సభలు నిర్వహించామని, ఆరోగ్యం, వ్యవసాయం, విద్యా వారోత్సవాలు , వెల్ఫేర్ వీక్, బడిబాట ,క్రీడలు, టూరిజం వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు రైతు భరోసా,రైతు భీమా , ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి , సన్నరకం వరికీ బోనస్, చేయూత పెన్షన్లు , కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అన్ని పథకాలపై జరిగిన పురోగతి ని సంబంధిత శాఖ అధికారి చదివి వినిపించాలన్నారు. జిల్లా సభ నిర్వహణకు ప్రోటోకాల్ ప్రకారం అతిదులను ఆహ్వానించాలని, ప్రోటోకాల్ వంద శాతం అమలు చేయాలనీ జిల్లా సభ నిర్వహణలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జడ్ పి సి ఇ ఓ సుదీర్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్ , సి పి ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

# నియంత్రణలో నేరాల నియంత్రణలో వాలంటీర్ల పాత్ర కీలకం

భూపాలపల్లి జిల్లా మే 18 (విజన్ ఆంధ్ర) సమాజ భద్రతలో భాగంగా పోలీస్ శాఖకు నిస్పష్టంగా ఉండుటకు వాలంటీర్లను భాగస్వామ్యం చేయడం మంచి పరిణామం అని భూపాలపల్లి ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ అన్నారు. నేను నియంత్రణలో ప్రజల భాగస్వామ్యంతో పాటు వాలంటీర్ల భాగస్వామ్యంతో నేరాల నియంత్రణను తగ్గించవచ్చని అన్నారు. నీర నియంత్రణలో ప్రజల భాగస్వామ్యంతో నేరస్తులను సమాచారం ద్వారా పట్టుకోవడం జరుగుతుందని యువత కూడా ఇందులో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రజలు మరియు యువత నేరస్తులను పట్టించినట్లయితే వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచడం జరుగుతుందని వారికి తగిన పారితో కూడా ఇవ్వడం జరుగుతుందని ఎవరు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రజాస్వామ్య బాగు కోసం విధిగా సమాచారం అందించి పోలీస్ శాఖకు సహాయ తోడ్పాటు అందించాలని ఆయన అన్నారు.కం..భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్.



# మంజీరా నది నుంచి యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా

**- అధికారుల నిర్లక్ష్యంపై రైతులు, గ్రామస్తుల ఆగ్రహం**

**- రాత్రి వేళల్లో టిప్పర్లు, జేసీబీలతో జోరుగా సాగుతున్న ఇసుక దందా**

చౌటకూర్ మే 19 (విజన్ ఆంధ్ర):- మండలం పరిధిలోని శివంపేట్ గ్రామ శివారులో మంజీరా నది నుంచి అక్రమంగా ఇసుక తరలింపు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. పగటి సమయంలో నిశ్శబ్దంగా కనిపించే పరిస్థితి, రాత్రి కాగానే పూర్తిగా మారిపోతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి తర్వాత టిప్పర్లు, జేసీబీలు మంజీరా నది పరివాహక ప్రాంతంలోకి చేరుకొని భారీ స్థాయిలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.గ్రామ శివారులోని పంట పొలాల మార్గాలను ఉపయోగిస్తూ ఇసుక రవాణా జరుగుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.భారీ వాహనాలు పొలాల మధ్య దారులు వేయడంతో భూమి గట్టిపడిపోతోందని, సాగుకు అనుకూలంగా ఉండాల్సిన నేల నాశనం అవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టర్లు, టిప్పర్లు నిరంతరం తిరగడంతో పంట పొలాల గట్లు దెబ్బతింటున్నాయని తెలిపారు.అక్రమ ఇసుక రవాణా కారణంగా మంజీరా నది పరిసర ప్రాంతాల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నదిలో యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు కొనసాగితే భూగర్భ జలాలపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు.ఇసుక దందా రోజురోజుకు పెరుగుతున్నా రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి నెలకొంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని, రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి టిప్పర్లు, జేసీబీలను స్వాధీనం చేసుకోవాలని రైతులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## ఐఎంవీఎఫ్ మహాసభలకు ఏఐటీయూసీ నేతల తరలింపు



బెల్లంపల్లి, మె 19 విజన్ ఆంధ్ర : ఒడిశా రాష్ట్రంలోని పూరిలో ఈ నెల 20, 21 తేదీల్లో జరగనున్న ఇండియా మైన్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎంవీఎఫ్) జాతీయ మహాసభలకు హాజరుకావడానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు మంగళవారం బయలుదేరారు. జాతీయ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి అమరజిత్ కౌర్, వేజ్ బోర్డు సభ్యులు రవీంద్ర కుమార్, వాసిరెడ్డి సీతారామయ్యతో పాటు పలువురు కార్మిక నాయకులు మహాసభల్లో పాల్గొననున్నారు. మందమర్రి బ్రాంచ్ నాయకులు సలేంద్ర సత్యనారాయణ, భీమనాదుల సుదర్శన్, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సహాయ కార్యదర్శి తిరుపతి గౌడ్‌తో పాటు బెల్లంపల్లి, మందమర్రి, గోలేటి, శ్రీరాంపూర్ ప్రాంతాల నాయకులు పూరీకి వెళ్లారు. గని కార్మికుల సమస్యలు, కార్మిక హక్కుల పరిరక్షణ, 12వ వేజ్ బోర్డు అమలు, సింగరేణి భవిష్యత్తు, ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటాలు, నాలుగు లేబర్ కోడ్స్ ప్రభావం తదితర అంశాలపై మహాసభలో చర్చించనున్నట్లు నాయకులు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు రవీంద్రభారతిలో ఘన సన్మానం

### పెద్ద శంకరంపేట్ కు చెందిన విద్యార్థిని నాందేడ్ పావనికి ప్రత్యేక ప్రశంసలు

పెద్ద శంకరంపేట్ :మే 19: విజన్ ఆంధ్ర: హైదరాబాద్, మే 19: ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. 600 మార్కులకు గాను 560కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులను ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రశంసాపత్రాలు, మెడల్స్‌తో సత్కరించారు. ఐ ఫౌండేషన్ ఫౌండర్ సూతరపు రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చామల కిరణ్ కుమార్ రెడ్డి, కోదండరాం హాజరై విద్యార్థులను అభినందించారు. వారు ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా పెద్దశంకరంపేట గ్రామానికి చెందిన నాందేడ్ పావని, తండ్రి నాందేడ్ దుర్గయ్య కుమార్తె (౧+ూఔ=ూ )జేసీ బాలికలు కొల్చారం స్కూల్లో 560కి పైగా మార్కులు సాధించిన ఆమెను సభలో ప్రత్యేకంగా అభినందించారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి పట్టుదలతో ఉన్నత ఫలితాలు సాధించడం పట్ల అతిథులు ప్రశంసలు కురిపించారు. కార్యక్రమంలో



మాట్లాడిన అతిథులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉందని, వారికి సరైన ప్రోత్సాహం అందితే మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు విద్యలో ముందుకు రావడం ఆనందకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

### –సర్పంచ్ సంతోష్ శ్రీనివాస్

భువనగిరి మే 19(విజన్ ఆంధ్ర): యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలో సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులను కలిసి ప్రభుత్వ పాఠశాలలలో ఉన్న సౌకర్యాలు, అర్హత కలిగిన ఉపాధ్యాయుల గురించి వివరించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, ఎస్కే గాలిబ్ యాకుబ్, బొమ్మరపు రామకృష్ణ, బొమ్మరపు లక్ష్మీ బాలరాజు, బిట్కూరు మహేష్, వరిగంటి మానస నాగరాజు, ఎస్కే హైమద్, హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో పాడిగేదె మృతి

### ఆదుకోవాలని బాధితురాలి వేడుకోలు

మల్హార్, మే 19 విజన్ ఆంధ్ర : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పాడిగేదె మృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం మండలంలోని పెద్దతూండ్ల పంచాయతీ పరిధిలోని గాదంపల్లిలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... అజ్మీర సారమ్మ (భర్త మంగు నాయక్) కు చెందిన గేదె రోజులాగే ఉదయం మేతకు వెళ్ళింది. ఆ సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. చనిపోయిన గేదె విలువ సుమారు 60,000 రూపాయల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. ఈ గేదె ద్వారా వచ్చే పాల ఆదాయం ఆ కుటుంబానికి ఏకైక జీవనాధారం.



పాడిగేదె మరణంతో తమ ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డామని బాధితురాలు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రభుత్వం స్పందించి తమకు నష్టపరిహారం అందించి, ఆర్థికంగా ఆదుకోవాలని ఆమె వేడుకుంటున్నారు.

# కనుమరుగవుతున్న బంధాలు

**కనుమరుగవుతున్న బంధాలు**

**- నాటి ప్రేమలు నేడు కరువు**

**- పెద్దల మాటకు గౌరవం ఏది?**

**- కలిసి ఉంటేనే కలదు సుఖం**

**- బంధం బరువు కాదు, బలం**

రామగుండం , మే 19(విజన్ ఆంధ్ర) : ఒకప్పుడు వీధి గుమ్మంలో కూర్చుని కబుర్లు చెప్పుకున్న కుటుంబాలు నేడు వాట్సాప్ స్టేటస్‌లతో సరిపెడుతున్నాయి. రక్త సంబంధం ఉన్నా రాకపోకలు లేవు. పండగలు వచ్చినా ఫోన్ కాల్‌తో ముగిసిపోతున్నాయి.

**ఎందుకిలా జరుగుతోంది?**

**కమర్షియల్ ఆలోచన :**

ఈ రోజుల్లో ప్రతి బంధాన్ని లాభనష్టాలతో బేరీజు వేసుకుంటున్నారు. "నాకేంటి ఉపయోగం?" అనే ప్రశ్న ముందుకొస్తోంది. సమయం అంటే డబ్బు అయిపోయింది. ఈ రోజుల్లో.. అమ్మానాన్నలను, తోటివారిని చూడటానికి వెళ్లడం కూడా షెడ్యూల్‌లో ఖాళీ ఉంటేనే, ఒకవేళ పలుకరించటానికి వెళ్లినా అది డబ్బుతోనే ముడిపడివుంటుంది. ఇంకా తల్లి తండ్రుల నుండి ఎం ఆశిద్దాం, ... ఎం ఉపయోగం వుంది వారితో అనే ధోరణితోనే ఆలోచిస్తున్న రోజులివి.. తల్లితండ్రులను పెద్దలను మాకు మీరేం ఇచ్చారు అని సూటిపోటి మాటలతో ప్రశ్నించే స్థాయికి ఏదిగారు నేటి సమాజంలో... తల్లితండ్రులు తమకు జన్మనిచ్చి, ఎన్నో కష్టాలను భరించి అపురూపంగా పెంచి పెద్ద చేసిన రోజులను వారి పిల్లలు నేడు మరచిపోతున్నారు. అది సరిపోదా మనకు..!! పెద్దలనుండి ఆశించటం మాని, మీకు తోచింది వారికి ఇవ్వటం నేర్చుకోండి... అప్పుడు వారు మరింత సంతోషంగా వుంటారు.

**నాటి ప్రేమ నేడు కరువు:**

ఒకప్పుడు ఇంట్లో పదిమంది ఉన్నా చోటు సరిపోయేది. ఇప్పుడు ఇద్దరు ఉన్నా మనసులు దూరం. చిన్న చిన్న మనస్పర్థలకే మాటలు కట్. అలిగి వెళ్లిన మనిషిని బతిమాలే ఓపిక లేదు. కపట బుద్ధులను ఆపి, బ్రతికినన్ని రోజులు అందరితో కలుపుగోలుగా, నిజాయితీగా హృదయాంతరాల్లో నుండి మాట్లాడటానికి కృషి చేద్దాం. అలా ఉ ండటంలోనే ఎంతో మనసతృప్తి, మనశాంతి ఉంటుంది.

**పెద్దల మాటకు విలువ తగ్గింది :**

అనుభవం కంటే గూగుల్‌ను నమ్ముతున్నాం. "మా కాలంలో" అని పెద్దలు చెప్తే "ఇది మీ కాలం కాదు" అని కొట్టిపారేస్తున్నాం. వాళ్ల కన్నీళ్లు, బాధ మనకు కనిపించడం లేదు. వాళ్ళు మనకు ఆస్తులు, డబ్బులిస్తేనే మంచివారా? లేదంటే ఎందుకు పనికిరారు అనే ధోరణిలో వున్నారు నేడు చాలామంది. పెద్దవాళ్ళు మన ఇంట్లో ఇంకా బ్రతికి ఉ ండటం అనేదే మనకు ఒక పెద్ద ఆస్తి అన్న విషయాన్ని గ్రహించలేకపోతున్నారు. వారికీ సేవ చేసుకునే అదృష్టం అందరికి రాదు.. కొందరికే వస్తుంది.

**కలిసి ఉంటే కలదు సుఖం – మరచిన సత్యం :**

ఉమ్మడి కుటుంబాల్లో కష్టం వస్తే పంచుకునేవారు, సుఖం వస్తే పండుగ చేసుకునేవారు. ఇప్పుడు ఫ్లాట్‌లలో గోడలు దగ్గరయ్యాయి కానీ మనుషులు దూరమయ్యారు. పక్కింట్లో వాళ్లు ఏడ్చినా తలుపు వేసుకుంటున్నాం. అమ్మ చేతి గోరుముద్ద, నాన్న భుజంపై చేయి, అమ్మమ్మ కథలు, తాతయ్య ఊసులు... ఇవన్నీ కాలగర్భంలో కలిసిపోతున్నాయి. పిల్లలకు బంధువులు అంటే ఫోన్‌లో ఫోటోలు మాత్రమే. చుట్టరికం అంటే ఫంక్షన్‌కి పిలిస్తే వచ్చే గెస్ట్‌లు.

**మళ్లీ బంధాలను బతికిద్దాం..**

**బంధం అంటే బరువు కాదు, బలం:**

మీరు డబ్బు సంపాదించవచ్చు ఈ రోజు, అది నేడు ఉంటుంది రేపు పోవచ్చు.. కానీ కాలం మాత్రం వెనక్కి రాదు. పోయిన తర్వాత ఫోటోకు దండ వేసి ఏడ్చేకంటే, బతికి ఉండగానే ఒక్కసారి అందరిని మనస్ఫూర్తిగా పలకరిద్దాం. ఈ వారం ఒక ఫోన్ కాల్ చేయండి. వీలైతే ఒకసారి వెళ్లి రండి. "ఎలా ఉన్నావ్?" అని అడగడానికి ఖర్చు ఏముంది?
పెద్దల ఆశీస్సులు, పిల్లల అల్లర్లు, అందరూ కలిసున్న ఆ ఇల్లు... అదే నిజమైన స్వర్గం. కలిసి ఉంటేనే కలదు సుఖం అనే మాటను మళ్లీ గుండెల్లో నింపుకుందాం. రక్త సంబంధాలకు రాకపోకలు పెంచుదాం...

# మైనారిటీ గురుకుల కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

బోధన్, మే19 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని మైనారిటీ గురుకుల కళాశాలలో (బాలుర) ఎంపీసీ, బైపీసీ మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు వెనుకబడిన ముస్లిం మైనారిటీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎండీ జావీద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీలో (మైనారిటీ 30ం నాన్ మైనారిటీ10=40), బైపీసీ లో (మైనారిటీ 30ంనాన్మైనారిటీ 10=40) సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత నాణ్యమైన ఉచిత విద్యను అందించబడుతుందన్నారు. పాలు, బూస్ట్, అల్పాహారం, మధ్యాహ్న భోజనం, స్నాక్స్ రాత్రి భోజనం, పుస్తకాలు, నోట్ బుక్స్, కాస్మెటిక్ కిట్స్, యూనిఫాం, స్టేషనరీ వస్తువులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో సువిశాలమైన ఆట మైదానం, విశాలమైన తరగతి గదులలో బోధన ఉంటుందన్నారు. ఈఏపీసెట్ కొరకు ప్రత్యేక తరగతులు నిర్వహించబడుతాయని పేర్కొన్నారు. వివిధ రకాల పోటీపరీక్షలపై అవగాహన కల్పించి తగిన రీతిలో విద్యార్థులను సన్నద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు 8096117156, 8106636777 నెంబర్ లకు సంప్రదించాలని సూచించారు.

# ఎస్సైల వీడ్కోలు -- నూతన ఎస్సైల ఆహ్వాన సమావేశం



కల్వకుర్తి, మే19 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ ఉద్యోగులకు విధి నిర్వహణలో బదిలీలు సర్వసాధారణమని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని పరిణయం కన్వెన్షన్ హాలులో స్థానిక డీఎస్పీ సైరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షతన కల్వకుర్తి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని కల్వకుర్తి, వెల్దండ, వంగూర్ పోలీస్ స్టేషన్ల ఎస్సైల వీడ్కోలు మరియు నూతన ఎస్సైల ఆహ్వాన సమావేశం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, ఆర్యవైశ్య మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సంజీవ్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ వృత్తి కత్తిమీద సాములాంటిదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురవుతాయని పేర్కొన్నారు. ప్రజలతో ఎల్లప్పుడూ మమేకమై న్యాయం వైపు నిలబడి విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు.

అనంతరం బదిలీపై వెళ్లుతున్న ఎస్సైలను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సైలకు ఆహ్వానం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాలేపు కొండల్, రమాకాంత్ రెడ్డి, కల్వకుర్తి, వెల్దండ సీఐలు నాగార్జున, రఘువీర్ రెడ్డి, ఎస్సైలు మాధవరెడ్డి, కురుమూర్తి, మహేష్, యుగంధర్, కృష్ణదేవ, రాజశేఖర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజా పాలన కాదు రాక్షస పాలన -రత్నాపురం బలరాం

భువనగిరి మే 19(విజన్ ఆంధ్ర): భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్ఆర్ఒ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టి ,తదుపరి ఎం ఆర్ ఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "ప్రజా పాలన కాదు (ఇందిరాపాలన)రాక్షస పాలన" అంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని, అలాగే రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వైయంతి,సుర్వి శ్రీనివాస్,పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నపురం శ్రీశైలం,కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు బాలశంకర్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జనగాం కవిత,బెజ్జంకి రామకృష్ణ రెడ్డి,తుమ్మల నగేష్,ఎరుపుల శివ,కేతరాజు శ్రీనివాస్,కారుపాటి రాజు,బండారు శివశంకర్,తాడూరి రాజు,కొల్లోజు సతీష్,సత్తి రైతులు,బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వంగిన ప్రమాదం...!!



**అధికారుల నిర్లక్ష్యం.. ప్రజల పాలిట శాపంగా మారనుందా..!!**

**నిద్రావస్థలో విద్యుత్ శాఖ అధికారులు..!**

**ముట్టజెప్పనిదే అక్కడ ఏ పని జరగదా..?**

**అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదకర కరెంటు పోల్ తో ప్రాణాలు కోల్పోనున్న అమాయకులు. ఏళ్ల తరబడి నిరీక్షించినా పరిష్కారం శూన్యం.**

**భయాందోళనలో కాలనీవాసులు...!!**

ఆదిలాబాద్ టౌన్, మే 19 (విజన్ ఆంధ్ర) : విద్యుత్ శాఖలో నెలవారీ జీతం కన్నా గీతం ఎక్కువగానే ఉంటుంది. చేయి తడపనిదే అక్కడ ఏ పని కాదన్న విమర్శ లు చాలానే వున్నాయి. అందుకు నిదర్శనం ఆదిలాబాద్ పట్టణం, న్యూ హౌసింగ్ బోర్డు కాలనీ, 2వ జోన్ లోని 100 ఫీ ట్ల ప్రధాన రహదారి వెంట, గంగుల రాములు ఎం.ఐ.జీ.హెచ్ 107 ఇంటి ముందు వున్న కరెంట్ స్తంభం శిథిలావస్థకు చేరి, పూర్తిగా నడి రోడ్డు వైపు వంగిపోయి చాలా ప్రమాదకరంగా మారింది. రోజు వేల సంఖ్యలో ఈ రోడ్డు మార్గం ద్వారానే వాహనదారులు, పాదాచారులు ప్రయాణిస్తూ వుంటారు. ప్రతి రోజు మూడవ జోన్ మరియు, నారాయణ ఎంక్లేవ్ రెండు కాలనీలకు చెందిన ప్రజలు వారి గమ్య స్థానాలకు భయం భయంగా ఈ రోడ్డు మార్గం ద్వారానే ఈ కరెంట్ స్తంభాన్ని దాటి వెళ్ళాలి. కాలనీవాసులు ఎన్నిసార్లు అధికారులకు, నాయకులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఇప్పటికి విద్యుత్ శాఖ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదు. అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ పనిలో నాణ్యతకు తిలోదకాలిచ్చి కాంట్రాక్టర్లకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సహకరిస్తూ ఉండటం వల్లనే ఇలాంటి నాసిరకం పనుల ద్వారా కరెంట్ పోల్ వంగిపోయిందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

తీసుకువచ్చిన కొత్త కరెంట్ స్థంభం ఎక్కడికి వెళ్లినట్లు...!!

గతంలో కాలనీవాసులు 26-05-2023 లో మున్సిపల్ కమీషనర్ కు, ప్రజావాణి లో ఈ సమస్య గురించి ఫిర్యాదు చేశారు. అదేవిధంగా 10-04-2024 న విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండ్ ఇంజనీర్ కు, 25-01-2026 న ఎం.ఎల్.ఏ పాయల్ శంకర్ కు సహితం కొత్త కరెంట్ స్థంభం ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఇలా 3సంవత్సరాలుగా కాలనీవాసులు సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఫిర్యాదు చేస్తూనే వున్నారు. అయినా ఇప్పటివరకు అధికారుల్లోకాని నాయకుల్లో కాని ఎలాంటి చలనం లేదు. ఇక్కడ జరిగిన విచిత్రం ఏంటంటే, 3సంవత్సరాల క్రితం పలు విన్నపాల అనంతరం స్పందించిన అధికారులు కొత్త కరెంట్ స్తంభాన్ని తీసుకువచ్చి , గుంతను సహితం తవ్వటం జరిగింది. కానీ ఎందుకో ఆ మరుసటి రోజే ఇక్కడి నాయకుల నిర్లక్ష్యం కారణంగా తవ్విన గుంతను అలాగే ఉంచి, తీసుకువచ్చిన కొత్త కరెంట్ స్తంభాన్ని తీసుకువెళ్లిపోయారు. ఎందుకు తీసుకువెళ్తున్నారని కాలనీవాసులు ప్రశ్నిస్తే మల్లి తీసుకువస్తామని చెప్పి ఆ తరువాత అధికారులు మాట మార్చేశారు. అనంతరం ప్రమాదంగా మారిన గుంతలో చాలా మంది ప్రజలు పడిపోతుండటంతో కాలనీవాసులు డబ్బులిచ్చి మరీ ఆ గుంతను చాలా రోజుల తరువాత పూడిపించటం జరిగింది.

భయం నీడలో కాలనీవాసులు..

రానున్నది వర్షాకాలం కావటంతో గాలి, వర్షాలకు భూమి తడిసి వంగిన కరెంట్ స్థంభం ఎప్పుడు పడుతుందో, విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతూ ఎవరిపై తెగిపడిపోతాయో అని ప్రయాణికులు ఆ ప్రాంతానికి రాగానే తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కు మంటూ భయంతో ప్రయాణిస్తున్నారు. అధికారులను సంప్రదిస్తే స్తంభాలు అలా వంగిపోవటం సహజమే అని ఒకసారి, బడ్జెట్ లేదని మరోసారి, కరెంట్ పోల్ మార్చేందుకు పెద్దమొత్తంలో ఖర్చు అవుతుందని ఒకసారి, ఇలా రక రకాల కారణాలు చె ప్ ) త్ ా దాటవేస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఎలాంటి ప్రమాదం జరుగకముందే అధికారులు వెంటనే స్పందించి శిధిలావస్థలో వంగివున్న కరెంట్ స్తంభాన్ని తొలగించి, కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

సమస్య ఎప్పటికి తీరునో.. !!

విద్యుత్ సమస్యల పరిష్కారంలో సిబ్బంది పర్యవేక్షణ ఇక్కడ స్పష్టంగా లోపం కనిపిస్తోంది. సమస్య తెలిసినా సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం వుంది. శిధిల పోల్ తో పాటు, తీగలు జారి ఉన్నా వాటిని సరి చేయకపోవడం, వాటిని గుర్తించకపోవడంతో భారీ నష్టం వాటిల్లనుంది. గాలులు వీచినప్పుడల్లా తీగలు ఒక దానికి ఒకటి తాకుతూ నిప్పు రవ్వలు ఎగిసిపడుతూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ఇక్కడ సామాన్య అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసే అవకాశం ఎక్కువగా వుంది. ఇప్పటికైనా అధికారులు, నాయకులు వెంటనే స్పందించి ప్రజల ప్రాణాలకు భద్రత కల్పిస్తూ, వెంటనే చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ఎంతైనా వుంది.